తెలంగాణ
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
సంపుటి : 2 | సంచిక : 289 | బుధవారం | 19 - 03 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 | www.telanganamuchatlu.in



## తెలంగాణ పిటిషన్లపై కేంద్రం, ఏపీ సర్కారుకు
# 'సుప్రీం' నోటీసులు..!

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
కృష్ణానది ప్రాజెక్టులపై కేంద్రం ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కృష్ణా పరీవాహకంలోని ప్రాజెక్టుల నిర్వహణను కృష్ణానదీ యాజమాన్య బోర్డుకి అప్పగించాలని కేంద్రం జారీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. 2021లో కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే, అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ నీటిని వాడుకుంటున్నారని ఏపీ పిటిషన్ వేసింది. తెలంగాణ జారీ చేసిన 34ని జీవోను రద్దు చేయాలని ఏపీ సుప్రీంకోర్టు తలుపుతట్టింది. తెలంగాణ, ఏపీ వేసిన పిటిషన్లను ఒకేసారి కేంద్ర ప్రభుత్వం మంగళవారం విచారించింది. కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం మరో పిటిషన్ వేసింది. స్టే ఇవ్వాలంటూ తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై రెండువారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేసిన వారంలోగా రిజాయిండర్ ఫైల్ చేయాలని కోర్టు ఆదేశించింది.



# కేసీఆర్ పాపాల.. చిట్టా ఏంటి..?

- అసెంబ్లీలో ఏం జరగబోతోంది..?
- అబద్ధాల పునాదులపై పాలన నడిపించదలుచుకోలేదు..
- అసత్యాలను, అర్ధ సత్యాలను తిప్పికొట్టేందుకు మాస్టర్ ప్లాన్..?
- ఆదాయాన్ని పెంచి, ప్రజలకు పంచాలనే ఆలోచనతోనే ఉన్నాం..
- గత పదేళ్ల పాలనలో జరిగినవి సాక్షాలతో బయటపెడుతారా?

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
కేసీఆర్ పాపాల చిట్టా అంతా బయటపెడుతారా. ఇది ఇంటర్వెల్ మాత్రమేనని 19, 20 తేదీల్లో జరిగే సమావేశాల్లో ఇంకా చెబుతానన్నారు. ఇక అప్పు వద్దు అప్పు చేసి పప్పుకూడా కూడా వద్దంటున్నారు సీఎం. ఆదాయం పెంచి పేదలకు పంచాలన్న ఆలోచనతోనే ఉన్నామని, అబద్ధాల పునాదులపై పాలన నడిపించదలుచుకోలేదంటున్నారు.. కౌంటర్ ఎటాక్ చేస్తానంటున్నారు. రంగంలోకి దిగితే ఎలా ఉంటుందో చూపిస్తానంటున్నారు. లెక్కలతో సహా వస్తానంటున్నారు. లెక్క తేల్చేస్తానంటున్నారు. సభలోనే తేల్చుకుందామంటున్నారు. నిజానిజాలు బయటపెడుదామంటున్నారు. ఈనెల 19, 20 తేదీల్లో పాపాల చిట్టా విప్పుతానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడంతో ఏం జరుగుతోంది? ఎలా డీకోడ్ చేస్తారన్న ఉత్కంఠ రాజకీయవర్గాల్లో పెరుగుతోంది.ఒక అబద్ధాన్ని పదే పదే ప్రచారం చేస్తే చాలా మంది అదే నిజం అనుకుంటారు. ఇప్పుడు రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారంపై ప్రభుత్వం ఇదే అభిప్రాయంతో ఉంది. అసత్యాలను, అర్ధ సత్యాలను తిప్పికొట్టేందుకు మాస్టర్ ప్లాన్‌తో ఉంది. ఏ పని మొదలు పెట్టినా అందులో ఏదో ఒకటి తప్పు పట్టడం, తప్పు జరగకముందే జరుగుతాయని ప్రచారాలు చేయడాన్ని సీఎం రేవంత్ సీరియస్‌గా తీసుకున్నారు. ఇప్పటికే అసెంబ్లీలో, బయట ఇదే ఇష్యూను ప్రస్తావిస్తున్నారు. అందరి లెక్కలు ముఖ్యంగా మాజీ సీఎం కేసీఆర్ లెక్కలన్నీ సభలోనే తేల్చేస్తానంటున్నారు.పంటలు ఎండిపోతున్నాయని, 15 నెలల్లోనే విపరీతంగా అప్పులు చేశారని, మూసీ పునరుజ్జీవం పేరుతో దోపిడీకి తెరలేపుతున్నారని, ఫ్యూచర్ సిటీలో పేరుతో భూపందేరం నడుస్తోందని, ఒక్కటేమిటి ఇలా ఎన్నో అంశాలపై విపరీతంగా ప్రచారాలు చేస్తున్న పరిస్థితి. వీటికి ఎప్పటికప్పుడు కౌంటర్లు ఇస్తున్నా.. ప్రతిపక్షానికి డోస్ సరిపోవడం లేదని అధికార పక్షం అనుకుంటోంది. ఎగ్జాంపుల్ సన్న ధాన్యానికి బోనస్ ఇవ్వడం వల్లే రబీ సాగు పెరిగిందని, గత రబీకన్నా ఎక్కువ సాగైందని వివరించాల్సిన పరిస్థితి. రబీలో 35 లక్షల ఎకరాల్లో వరి సాగైతే, ఈసారి 55 లక్షల ఎకరాలు సాగైందని చెబుతున్నారు. ప్రతి ప్రశ్నకు, ఆరోపణలకు ఓపికంగా సమాధానం, వివరణ ఇచ్చుకుంటూ ముందుకెళ్తున్నారు అధికార పార్టీ నేతలు. అయితే ఇలాగే వదిలేస్తే మ్యాటర్ చాలా దూరం వెళ్తుందనుకుంటున్నారు. అందుకే అన్నిటికీ ఒకేసారి చెక్ పెట్టేలా రంగం రెడీ చేశారంటున్నారు.నిజానికి ప్రధాన ప్రతిపక్ష నేత అంటే బాధ్యత బాగానే ఉంటుంది. సభలోపల, బయట చాలానే వర్క్ ఉంటుంది. ప్రజా సమస్యలను ప్రస్తావించడం, ప్రభుత్వ నిర్ణయాలపై సలహాలు, సూచనలు చేయడం ఇలాంటి పరిస్థితి. సీన్ కట్ చేస్తే ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న కేసీఆర్ మాత్రం మళ్లీ ఫాంహౌజ్ కే పరిమితం అవుతున్నారు. బయటకు రావడం లేదు. ఇటీవల అసెంబ్లీకి ఒక్కరోజు హాజరై వెళ్లిపోయారు. అనర్హత వేటు పడకుండా జస్ట్ అటెండెన్స్ వేయించుకున్నారన్న విమర్శలు కూడా వచ్చాయి. ఈ వ్యవహారంపై సీఎం రేవంత్ సభలో లేటెస్ట్‌గా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.శాసన సభ్యులు కూడా ప్రభుత్వ ఉద్యోగులేనని సుప్రీంకోర్టు చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తూనే కేసీఆర్ అసెంబ్లీకి గత 15 నెలల్లో కేవలం రెండు రోజులే వచ్చి అటెండెన్స్ వేయించుని వెళ్లారన్నారు.ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ 57 లక్షల 84 వేల 124 రూపాయలు జీతభత్యాలు తీసుకున్నారన్నారు. నియోజకవర్గ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఎక్కడా పర్యటనలకు కూడా వెళ్లలేదని, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట కూడా మాట్లాడలేదని గుర్తు చేశారు. రాజకీయాల్లో వర్క్ ఫ్రమ్ హోం, వర్క్ ఫ్రమ్ ఫామ్ హౌస్ వంటిది ఏమైనా ఉందా? అని కౌంటర్ ఇచ్చారు.నిజానికి కేసీఆర్‌ను అసెంబ్లీకి రప్పించాలని హైకోర్టులో పిల్ కూడా దాఖలైంది. ప్రధాన ప్రతిపక్ష నేతగా బాధ్యతలకు దూరంగా ఉండడం కరెక్ట్ కాదని, ఆయన్ను సభకు వచ్చేలా చూడాలంటూ ఇటీవలే పిటిషన్ వేశారు. ఇంకోవైపు 15 నెలల నుంచి కేసీఆర్‌కు ఇచ్చిన పదవిని సరిగ్గా నిర్వర్తించడం లేదని, ఇచ్చిన బాధ్యతను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని.. దాంతో ఇన్ని రోజులుగా ఆయనకు ఇచ్చిన జీతాలను రికవరీ చేయాలని కాంగ్రెస్ నేతలు స్పీకర్‌ను కలిసి కంప్లైంట్ కూడా ఇచ్చారు.అప్పులు భారీగా చేస్తున్నారన్న ప్రచారాలకు సీఎం రేవంత్ ఘాటుగానే రియాక్షన్ ఇచ్చారు. ఖుల్లం ఖుల్లాగా క్లారిఫై చేశారు. అటు ప్రతిపక్ష నేత కేసీఆర్ లక్ష కోట్ల ఆస్తులపైనా కౌంటర్ ఇచ్చారు. మరి రెండ్రోజుల్లో సీఎం సభలో ఏం తేల్చబోతున్నారు? ఆస్తుల లెక్కల్ని డీకోడ్ చేస్తారా? సీఎం బయటపెట్టబోయే కేసీఆర్ పాపాల చిట్టా ఏంటి? బీఆర్ఎస్‌ను కౌంటర్లకు ఫుల్ స్టాప్ ఎలా పెట్టించబోతున్నారన్నది ఇంట్రెస్టింగ్‌గా మారింది. ప్రభుత్వం అడ్డగోలుగా అప్పులు చేస్తోందంటూ ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని చెప్పిన సీఎం రేవం త్.. గత ప్రభుత్వం చేసిన అప్పులు, వాటికి చెల్లించిన వడ్డీలతో సహా లెక్కలు క్లియర్ కట్‌గా చెప్పేశారు. 2023 డిసెంబర్ 1 నాటికి అప్పులు 6,69,257 కోట్ల అప్పులు, చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు 40,154 కోట్లు, ఇతర పెండింగ్ బిల్లులు 1,09,740 కోట్లు ఉన్నాయన్నారు. ఇవన్నీ కలిపితే మొత్తం..

■ మిగతా 4లో..

## కాంగ్రెస్ సర్కార్ భరతం పడుతాం..

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**



కాంగ్రెస్ పాలనలో రైతన్నలను కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. సాగుకు సరిపడా విద్యుత్, నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయి. రైతు రుణమాఫీ కాక, రైతు భరోసా నిధులు విడుదల కాకపోవడంతో అన్నదాతలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. సాగు నీరు లేక పంటలు ఎండిపోతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. ఈ పరిస్థితులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ముంచుకొస్తున్న ముప్పును ముందే హెచ్చరించినా.. ఈ తెలివిలేని కాంగ్రెస్ సర్కారు తలకెక్కలేదు అని కేటీఆర్ విమర్శించారు. కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షగట్టొద్దని మొత్తుకున్నా విషం తప్ప విషయం లేని ముఖ్యమంత్రి వినిపించుకోలేదు. కళ్ల ముందే పచ్చని పంటలు ఎండుతున్నాయని వ్యవసాయ శాఖ సమర్పించిన ప్రాథమిక నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటి దని కేటీఆర్ పేర్కొన్నారు. ఓవైపు రుణమాఫీ కాక, పెట్టుబడి సాయం రాక అన్నదాత అల్లాడుతున్న సమయంలో గోరి చుట్టు మీద రోకలి పోటులా పంట లు ఎండటంతో రైతు బతుకు ఆగమైంది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ కక్షగట్టి తెచ్చిన కరువు కాబట్టి రైతులను ఆదుకునే పూర్తి బాధ్యత ముఖ్యమంత్రిదే. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కూడా జరుగుతున్న నేపథ్యం లో.. ఎండిన ప్రతి ఎకరానికి వెంటనే రూ.25 వేల నష్ట పరిహారం ప్రకటించి వెంటనే చెల్లించాలి. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోవాలని చూస్తే రైతులతో కలిసి కాంగ్రెస్ సర్కారు భరతం పడతాం అని కేటీఆర్ హెచ్చరించారు. జై కిసాన్.. జై తెలంగాణ.. అని కేటీఆర్ నినదించారు.

## దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేస్తాం

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
రేపు బడ్జెట్ సమావేశాలు ఉన్న కారణంగా ఇవాళే దేవాదుల పంప్ హౌస్ ప్రారంభించడానికి వచ్చామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తిచేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. దేవాదుల ఫేస్-3 పంప్‌హౌస్‌లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పూజలు మాత్రమే చేశారు. సాంకేతిక కారణాలతో పంపు ఆన్ చేయలేక పోయామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రాత్రి పొద్దుపోయాకనైనా పంపు ఆన్ చేస్తామని తెలిపారు. ఎంత రాత్రయినా వరంగల్‌లోనే ఉంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రావాల్సి ఉందని చెప్పారు. పంటలు ఎండిపోకుండా ఉండేందుకే వెంటనే ఫేజ్-3లో పంపులు స్విచ్చాన్ చేయడానికి వచ్చామని అన్నారు. పంటలకు ఇబ్బంది ఉన్న స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, జనగామ నియోజకవర్గాలకు ఒక పంపుతో నీరందింస్తున్నామని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతోనే వచ్చాం...కానీ సాంకేతిక కారణాలతో పంపు ఆన్ చేయలేక పోయాం...ఎంత ఆలస్యమైనా ఆన్ చేసి వెళ్తామని తెలిపారు. 18నెలల్లో దేవాదుల పెండింగ్ పనులు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు

## కేసీఆర్‌కు అసెంబ్లీని
# ఫేజ్ చేసే దమ్ములేదు..!

**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**



కేసీఆర్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు అసెంబ్లీని ఫేజ్ చేసే దమ్ములేదని అన్నారు. అందుకే చర్చలేని సమయంలో, బడ్జెట్ చదివే సమయంలో అసెంబ్లీకి వచ్చిపోతున్నారని చెప్పారు. (మంగళవారం) హనుమకొండలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనుల్లో మంత్రులు పాల్గొన్నారు. దేవాదుల ఫేస్-3 పంప్‌హౌస్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించడానికి వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇవాళ రాష్ట్రంలో ఉన్న నీటి ఎద్దడికి కారణం కేసీఆరే అని తెలిపారు. కమీషన్ల కోసం,శిలా ఫలకాల కోసమే కొత్త ప్రాజెక్టులు తెచ్చారు.. దేవాదులను నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనుకున్న దానికంటే రైతులు ఎక్కువ సాగుచేశారని తెలిపారు. రైతుల పంటలు ఎండిపోకుండా కాపాడే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. బడ్జెట్ సమావేశాలకంటే రైతుల సమస్యలే ముఖ్యమని వచ్చామన్నారు. ఎంత పొద్దుపోయినా పంపు ఆన్ చేసి వెళ్తామని అన్నారు. నాటి ప్రభుత్వం దేవాదుల పూర్తి చేసి ఉంటే రైతులకు ఈ స్థితి వచ్చేది కాదని తెలిపారు. అంచనా వ్యయం పెరగడానికి కూడా కేసీఆర్ నిర్లక్ష్యమే కారణమని అన్నారు. తాగునీరు, సాగునీరు సమస్యకు గత కేసీఆర్ సర్కారే కారణమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తే ఎవ్వరినీ వదలం



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
తెలుగు రాష్ట్రాల్లో సెలబ్రిటీలు, యూట్యూబ్ ఇన్‌ఫ్ల్యూఎన్సర్లపై కేసులు నమోదు కావడం సంచలనంగా మారిం ది. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేయడంతో హైదరాబాద్ పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. విష్ణుప్రియ, సుప్రీత, ఇమ్రాన్ ఖాన్ (పరేషన్ బాయ్స్), హర్ష సాయి, రీతూ చౌదరి, టేస్టీ తేజతో సహా మ్తొత్తం 11 మందిపై క్రిమినల్ కేసులు పెట్టారు. కాగా, దీనిపై వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ తాజాగా మీడియా సమావేశం నిర్వహించి సంచలన విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. "బెట్టింగ్ యాప్స్‌పై ఓ సిటిజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశాం. మ్తొత్తం 11 మంది ఇన్‌ఫ్ల్యూఎన్సర్లపై క్రిమినల్ కేసులు పెట్టాం. నిందితుల సోషల్ మీడియా అకౌంట్లను తనిఖీ చేస్తున్నాం. ఏప యాప్స్ ప్రమోట్ చేశారు, ఎలాంటి వీడియోలు పెట్టారనే అంశాలను పరిశీలిస్తున్నాం. ముందుగా ఆధారాలను సేకరించి అనంతరం వారిపై తదుపరి చర్యలు తీసుకుంటాం. వీరంతా బెట్టింగ్ యాప్స్ ద్వారా అధికంగా డబ్బులు సంపాదించవచ్చంటూ నిరుద్యోగ యువతకు ఆశ చూపుతున్నారు. ఇల్లీగల్ బెట్టింగ్ యాప్స్ ఎవరూ ప్రమోట్ చేయవద్దు.ఇమ్రాన్ ఖాన్ అనే యూట్యూబర్ విలువలు లేకుండా గలీజ్ వీడియోలు చేస్తున్నాడు. తన వీడియోల కోసం చిన్నపిల్లలనూ వాడుకుంటున్నాడు. ఇమ్రాన్ లాంటి వ్యక్తులపై నిఘా పెంచాం. ఎవరైనా యువతను తప్పుదోవ పట్టించే విధంగా బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసి అమాయకుల జీవితాలతో ఆడుకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం. బీజేపీ ఎంపీ డీకే అరుణ నివాసంలో చోరీ కేసులో నిందితుడిని అదుపులోకి తీసుకున్నాం. దొంగ ఢిల్లీకి చెందిన వ్యక్తిగా గుర్తించాం. అతన్ని ప్రస్తుతం విచారిస్తున్నాం. నిందితుడు ఢిల్లీలో 30s పైగా ఇళ్లల్లో చోరికి పాల్ప డ్డాడు. హైదరాబాద్‌లో ఇది మొదటి చోరీ ప్రయత్నం. డీకే అరుణ ఇల్లు అని తెలి యకుండా దొంగతనానికి వెళ్లాడు. పెద్ద ఇల్లు కాబట్టి ఎక్కువ నగదు దొరుకుతుందని భావించి చోరికి యత్నించాడని" చెప్పారు.

# ఓయూలో తీవ్ర ఉద్రిక్తత..



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
ఉస్మానియా యూనివర్సిటీలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొ న్నాయి. ఓయూ టెక్నాలజీ హాస్ట ల్ విద్యార్థులు వీసీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. ఈ వీసీ మాకొద్దంటూ నినదించారు. ఓయూ టెక్నాలజీ హాస్టల్ బాత్ రూమ్ పైకప్పు పెచ్చులు మీద పడి ఓ విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో తమ ప్రాణాలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఓయూ టెక్నాలజీ హాస్టల్ విద్యార్థులు రాస్తారోకో నిర్వహించారు. హాస్టల్ బాత్రూం పైకప్పు పెచ్చులు ఊడిపడుతున్నాయని గతంలో ఎన్నోసార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని ఆందోళన చేశారు. బాత్ రూంలకు వెళ్లాలంటేనే భయమేస్తుంది.. వెంటనే అధికారులు హాస్టల్ మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల రాస్తారోకో నేపథ్యంలో ఓయూలో పోలీసులు భారీగా మోహరించారు. ఓయూకు వెళ్లే రహదారులను పోలీసులు బంద్ చేశారు. ఎండల్లో మేము.. ఏసీల్లో మీరా అంటూ ఓయూ అధికారులను ఉద్దేశించి విద్యార్థులు నినాదాలు చేశారు. తమకు న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించేది లేదని విద్యార్థులు స్పష్టం చేశారు.

# వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం..



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

దీర్ఘకాలికంగా ఎటూ తేలకుండా ఉండిపోయిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును తెలంగాణ శాసనసభ ఆమోదించింది. గత ఏడాది సుప్రీంకోర్టు తీర్పుతో ఎస్సీ వర్గకరణకు లైన్ క్లియర్ కావడంతో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించాయి. తాజాగా తెలంగాణ శాసనసభ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్లు అమలవుతుండగా.. వీటిని వివిధ గ్రూపులుగా విభజించి అమలు చేయనున్నారు. ఇప్పటివరకు ఎస్సీ సామాజికవర్గంలో మాల, మాదిగలతో పా టు ఇతర ఉప కులాలందరికీ కలిపి ఈ రిజర్వేషన్లు అమలు చేసేవారు. దీంతో తక్కు వ శాతం జనాభా ఉన్న వారు ఎక్కువ ప్రయోజనాలు పొందుతున్నారంటూ అనేక ఉద్యమాలు జరిగాయి. తెలుగు రాష్ట్రాల్లో మాదిగల సంఖ్యకు తగిన విధంగా రిజర్వే షన్లు రావడంలేదంటూ రిజర్వేషన్లను వర్గీకరించాలంటూ ఎమ్మార్పీఎస్ ఓ ఉద్యమాన్ని చేపట్టింది. కొన్ని రాష్ట్రాలు వర్గీకరణను అమలు చేసే ప్రయత్నం చేసినప్పటికీ.. ఆ తర్వాత కోర్టు కేసుల కారణంగా అవి నిలిపివే యాల్సి వచ్చింది. తాజాగా న్యాయస్థాన తీర్పుతో చిక్కుముడి వీడినట్లైంది. ఎస్సీలకు రాజ్యాంగబద్ధంగా 15 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. ఈ కోటాలో మాలలే ఎక్కువగా లబ్ధిపొందుతున్నారంటూ 1970 సంవత్సరంలోనే ఉద్యమం మొదలై.. కాలక్రమేణా తీవ్రరూ పం దాల్చింది. జనాభా నిష్పత్తిలో రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్ మాదిగల నుంచి వినిపించింది. విద్య, ఉద్యోగాల్లో మాదిగలు తక్కువగా ఉన్నారనే డిమాండ్‌తో వర్గీ కరణ ఉద్యమం ఊపందుకుంది. మాదిగల పోరాటంతో 1995లో ప్రభుత్వం జస్టిస్ రామ చంద్ర రాజు కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్ మాదిగల వాదన నిజమేనంటూ 1996లో నివేదికను సమర్పించింది. ఈ నివేదికను ఆధారంగా చేసుకుని 1997 జూన్‌లో అప్పటి తెలుగుదేశం ప్రభు త్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 15 శాతం ఎస్సీ రిజర్వేషన్లను ఏ, బీ, సీ, డీగా వర్గీకరి స్తూ జీవో విడుదల చేసింది. 2000 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ప్రభుత్వం ఎస్సీలను వర్గీకరిస్తూ రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ చట్టం చేసింది. దీనిని అసెంబ్లీ ఆమోదించగా రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారింది. 2004లో దీనిని సుప్రీంకోర్టు కొట్టివేయడంతో చట్టానికి చుక్కు ఎదురైంది. ఎస్సీ కులల జాబితాలో జోక్యం, రిజర్వేషన్ల వర్గీకరణ అధికారం రాష్ట్రప్రభుత్వాలు లేదని సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పడంతో అప్పటినుంచి ఈ సమస్య పెండింగ్‌లో పడింది. 2024లో సుప్రీంకోర్టు రిజర్వేషన్ల వర్గీకరణ జనాభా ప్రాతిపదికన కల్పించే అధికారం రాష్ట్రాలకు ఉందని తీర్పు ఇవ్వడంతో వివిధ రాష్ట్రప్రభుత్వాలు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కు చర్యలు చేపట్టాయి. తెలంగాణ ప్రభు త్వం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం జస్టిస్ షమీమ్ అక్తర ఏకసభ్య కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్ క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేసి ప్రభుత్వానికి అందించిన నివేదిక ప్రకారం మూడు గ్రూపులుగా విభజించి వర్గీకరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం తయారుచేసింది. ఎస్సీలో 3.288 శాతంగా ఉన్న వెనుకబడిన 15 కులాలను గ్రూప్-1లో చేర్చి వీరికి 1శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు. మధ్యస్థంగా లబ్ధిపొందిన 62.748 శాతంగా ఉన్న 18 కులాలను గ్రూప్-2లో చేర్చి వీరికి 9శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నారు. మెరుగైన ప్రయోజనం పొంది 33.963 శాతంగా ఉన్న 26 కులాలను గ్రూప్-3లో చేరుస్తూ వీరికి 5శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నారు. వాస్తవానికి జనాభా ప్రాతిపాదికన తమకు 11 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని మాదిగలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినప్పటికీ భవిష్యత్తులో తగాదాలు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం మూడు గ్రూపులుగా వర్గీకరించి బిల్లును ప్రవేశపెట్టగా అసెంబ్లీ ఆమోదించింది.





## వర్గీకరణ అమలు తర్వాతనే ఉద్యోగ నియమాకాలు చేపట్టాలి

**హసన్‌పర్తి,తెలంగాణ ముచ్చట్లు:**

హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు రాజారపు బిక్షపతి మాదిగ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పుట్ట రవి మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ పి వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ పురస్కార అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ అమలుకై 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నటువంటి మందకృష్ణ మాదిగ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో 1994 జులై 7న 20 మందితో స్థాపించడం జరిగిందని కానీ గత సంవత్సరం డిసెంబర్ ఒకటో తారీకు నాడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్ర చూడు జడ్జిమెంట్ రావడం ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ రాష్ట్రాల ముఖ్యమంత్రులే అసెంబ్లీ తీర్మానం ద్వారా తీసుకోవచ్చని తీర్మానించడం జరిగిందని గుర్తు చేశారు. అట్టి తీర్మానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ న్యాయమేనని సుప్రీంకోర్టు ధర్మాసనం చిన్న తీర్పును అమలు చేస్తానని మాట ఇచ్చారు కానీ కొంతమంది స్వార్థపరులైన మాల సోదరులకు, మాల ఎమ్మెల్యేలకు తలొగ్గి మాదిగ, మాదిగ ఉప కులాలకు అన్యాయం చేస్తున్నారని ముఖ్యమంత్రి అవసరమైతే ప్రత్యేకమైన ఆర్డినెన్స్ తెచ్చి ఉద్యోగాలు భర్తీ చేస్తానని అన్నారని తెలియజేశారు. ఓయూలో శాంతియుతంగా నిరసన దీక్షలు చేస్తున్నటువంటి ఉన్నత విద్యావంతులైన విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేసినటువంటి కాంగ్రెస్ పార్టీని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్తుగా ఓడిస్తామని అన్నారు. ఇప్పటికైనా అసెంబ్లీ సెక్షన్ లోనే ఎస్సీ వర్గీకరణను ఏబిసిడిలుగా నిర్వహించి 59 కులాల్లో ఉన్నటువంటి జనాభా నిష్పత్తి ప్రకారం వారికి 15% ఉన్నటువంటి రిజర్వేషన్ను ఏబిసిడిలుగా కేటగిరీలుగా చేయాలని అన్నారు. అంతేకాకుండా గ్రూపు1, గ్రూప్ 2, గ్రూప్3 ఉద్యోగాలను నిలిపివేసి వర్గీకరణ అమలు అయిన తర్వాతనే ఉద్యోగ నియమాకాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు ఆరేపల్లి పవన్ మాదిగ, మేకల రమేష్ మాదిగ, రేణిగుంట దుర్గాప్రసాద్ మాదిగ, తాళ్ల సంపత్ మాదిగ, బోడ సాంబయ్య మాదిగ, తాళ్ల రమేష్ మాదిగ, సంఘాల కోటి, రేణిగుంట్ల క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## లోకల్ బాడీ ఎన్నికల కోసం కమలం ప్లాన్

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**



భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థ ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. త్వరలో జరిగే ఈ ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కానుంది. మొన్న జరిగిన రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ విజయం సాధించడంతో రెట్టింపు ఉత్సహాంతో ముందుకు సాగుతుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టు సాధిస్తే వచ్చే సాధారణ ఎన్నికల వరకు పార్టీ మరింత బలోపేతమవుతుందని అధిష్టానం భావిస్తుంది. పట్టు ఉన్న ప్రాంతాల్లో మరింత ఫోకస్ పెట్టి భారీ విజయాలు సాధించాలని ప్లాన్ చేస్తుంది. అందులో భాగంగానే ఇప్పటి నుంచే వివిధ సమావేశాలతో పార్టీ నేతలు బిజీ బిజీ అవుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇప్పటికే బీజేపీ బలంగా ఉంది. ఇక్కడ ప్రతి ఎన్నికల్లో.. ఓటింగ్ శాతాన్ని గణనీయంగా పెంచుకుంటు వస్తుంది.. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ఉమ్మడి జిల్లాలో ఒక్క సీటు గెలవకున్నా.. ఓటింగ్ శాతం భారీగా పెరిగింది. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల్లో.. ఇటు టీచర్స్ తో పాటు పట్టభద్రుల ఎన్నికల్లో భారీ విజయం సాధించింది. ఉత్తర తెలంగాణపై ప్రభావం ఉండే ఈ ఎన్నికల్లో బీజేపీ గెలవడంతో.. పార్టీ శ్రేణుల్లో మరింత జోష్ నింపింది. ఇదే ఉత్సాహాంతో.. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయం సాధించాలని.. అధిష్టానం ప్లాన్ చేస్తుంది. రిజర్వేషన్‌తో సంబంధం లేకుండా.. ప్రతిచోట పార్టీని బలోపేతం చేసి.. విజయం సాధించే విధంగా క్యాడర్‌ను సమాయత్తం చేస్తుంది. అందులో భాగంగానే.. ప్రతి మండలాల వారీగా సమావేశాలు నిర్వహిస్తుంది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన నేతలకు.. బాధ్యతలు అప్పగిస్తున్నారు. అయితే.. అవసరం ఉన్న చోట? చేరికలను ప్రోత్సహించాలని నేతలు చెబుతున్నారు. ఇప్పటికే.. గ్రామ స్థాయిలో.. పార్టీ బలహీనంగా ఉంది. ఆలాంటి ప్రాంతాల్లో.. ఇతర పార్టీలకు చెందిన నేతలను చెర్పించుకునే విధంగా ప్లాన్ చేస్తున్నారు. అన్ని స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. పట్టు ఉన్న ప్రాంతాల్లో మరింత పట్టు సాధించాలని వ్యూహాన్ని రూపొందిస్తున్నారు. అదే విధంగా స్థానిక సమస్యలను ఫోకస్ పెట్టి.. ఉద్యమాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.. కేంద్ర మంత్రి బండి సంజయ్ తరుచూ సమావేశాలు నిర్వహిస్తున్నారు. మెజారిటీ స్థానాల్లో విజయం సాధించడమే లక్ష్యంతో ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు పిలుపునిస్తున్నారు. ఇప్పటి నుంచే బీజేపీ కీలక నేతలు బూత్ వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రతి బూతులో 51 శాతం ఓట్లు వచ్చే విధంగా ప్లాన్ చేస్తున్నారు. ఎన్నికల గురించి ఆలోచించకుండా.. రేపే ఎన్నికలు ఉన్నట్లు పని చేయాలని క్యాడర్‌కి నేతలు పిలుపునిస్తున్నారు.. అదే విధంగా అంతర్గత సమావేశాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యమైన నేత వారంలో ఒక్కసారి.. కార్యకర్తల సమావేశంలో పాల్గొనాలి. ముఖ్యంగా గ్రామ స్థాయిలో ఎక్కువ పర్యటనలు ఉండే విధంగా ప్లాన్ చేశారు. ముందుగా.. సర్పంచ్ ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో.. గ్రామాల్లో బలమైన నేతలను గుర్తించే పనిలో ఉన్నారు. పార్టీ సింబల్ లేనప్పటికీ.. పార్టీ సానుభూతిపరులు అధికంగా గెలిచేందుకు పని చేయాలని కోరుతున్నారు. మొత్తానికి.. బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల కోసం అన్ని సిద్ధం చేసుకొని.. ప్రజా క్షేత్రంలోకి దిగేందుకు సై అంటుంది.

## సింగపురం ఇందిరకు సముచిత స్థానం కల్పించాలి

**- యువజన కాంగ్రెస్ నాయకుడు శాగంటి మణి**

**స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు:**

కాంగ్రెస్ పార్టీ కోసం శ్రమించిన నేతలకు అన్యాయం జరిగితే, అది పార్టీ భవిష్యత్తుకు ప్రమాదకరమని యువజన కాంగ్రెస్ నాయకుడు శాగంటి మణి హెచ్చరించారు. మంగళవారం చిల్పూర్ మండలంలోని నష్కల్ గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన ఆయన, సింగపురం ఇందిరకు తగిన గౌరవం ఇవ్వకపోవడం బాధాకరమని, కాంగ్రెస్ అధి ష్ఠానం వెంటనే దీనిపై స్పందించాలని డిమాండ్ చేశారు.

**ఇందిరకు జరిగిన అన్యాయం తక్షణమే సరిచేయాలి**

2018, 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన సింగపురం ఇందిర పార్టీ బలోపేతానికి కీలకంగా పనిచేశారని, అలాంటి నేతను ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టడం తగదని శాగంటి మణి విమర్శించారు. తాజాగా జరిగిన సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభలో ఇందిరకు చోటు లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది అని ఆయన అన్నారు.

**కడియం వర్గం కుట్రలపై తీవ్ర విమర్శలు**

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరి, తన రాజకీయ ప్రయోజనాల కోసం



సింగపురం ఇందిరను ఉద్దేశపూర్వకంగా పక్కనపెడుతున్నారని మణి ఆరోపించారు. "పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన నేతలే అవమానానికి గురికావడం కాంగ్రెస్ కార్యకర్తలకు తట్టుకోలేని విషయం. అసలు కాంగ్రెస్ క్యాడర్‌ను మూకుమ్మడిగా మోసగించే విధంగా ఈ కుట్రలు సాగుతున్నాయి" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అధిష్ఠానం తక్షణమే స్పందించాలి..**

**గాంధీభవన్ ముట్టడి హెచ్చరిక**

ఈ వ్యవహారంపై త్వరలోనే రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్‌లను కలిసి ఫిర్యాదు చేస్తా మని, కాంగ్రెస్ కార్యకర్తలందరూ ఇందిరకు న్యాయం జరిగే వరకు నిద్రపోరని మణి హెచ్చరించారు. "అధిష్ఠానం స్పందించకపోతే గాంధీభవన్ ముట్టడికి సిద్ధమవుతాం. సింగపురం ఇందిరకు తగిన గౌరవం ఇవ్వక పోతే, పోరాటం మిన్నంటుతుంది" అని ఆయన స్పష్టం చేశారు.



## వెల్ కమ్ టూ సునీత..

**ఇంటర్‌నెట్ డెస్క్, తెలంగాణ ముచ్చట్లు :**

సునీతా విలియమ్స్.. ఇప్పుడు ప్రపంచం మొత్తం ఆమె రాక కోసం ఎదురుచూస్తోంది. వారం రోజుల కోసమని అంతరిక్షంలోకి వెళ్లిన ఆమె.. 9నెలల తర్వాత భూమి మీదకు రానున్నారు. ఐఎస్ఎస్‌తో.. నాసా క్రూ-10 మిషన్ డాకింగ్ ప్రక్రియ కూడా విజయవంతమైంది. దాదాపు 300 రోజుల తర్వాత ఆవిడ తిరిగి వచ్చారు గతేడాది అంతరిక్షంలోకి వెళ్లిన సునీత విలియమ్స్.. దాదాపు 300 రోజుల తర్వాత దివి నుంచి భువికి తిరిగిరానున్నారు. ఆమె రాక కోసం.. ఈ భూగోళమంతా ఎదురు చూస్తోంది. ఆవిడని తిరిగి రప్పించేందుకు.. నాసా చేపట్టిన క్రూ-10 మిషన్ డాకింగ్ ప్రక్రియ సైతం విజయవంతమైంది. ఆస్ట్రోనాట్స్.. కొత్త క్రూకు వెల్‌కమ్ చెప్పారు. ప్రస్తుతం ఈవాలో 11 మంది ఆస్ట్రోనాట్స్ ఉన్నారు. 2 రోజుల పాటు హ్యాండోవర్ ప్రక్రియ పూర్తి కావడంతో బుధవారం సునీత విలియమ్స్.. భూమి మీదకు చేరుకున్నారు. సునీత విలియమ్స్.. అంతరిక్షంలోకి వెళ్లిన తొలి భారత సంతతి మహిళ. వ్యోమనౌకలో తలెత్తిన లోపాలతో.. ఆమె 9 నెలలుగా పైనే ఉండిపోయారు. గతేడాది జూన్ 5న సునీత అంతరిక్షంలోకి వెళ్లారు. తిరిగి అదే నెలలో భూమి మీదకు తిరిగి రావాల్సి ఉంది. కానీ.. అది జరగలేదు. సునీత స్పేస్‌లోకి వెళ్లి.. 280 రోజులు దాటింది. భూకక్ష్యకు సుమారు 400 కిలోమీటర్ల ఎత్తున ఉన్న ఇంటర్నేషనల్ స్పేస్ సెంటర్‌కి.. సునీతను, ఆమె సహ వ్యోమగామి బుచ్ విల్మోర్‌ని.. బోయింగ్ స్టార్‌లైనర్ విజయవంతంగా తీసుకెళ్లింది. వారిని అక్కడ దించేసిన తర్వాత.. అది పనిచేయడం మానేసింది. నాసా టీమ్ భూమి మీద నుంచి స్టార్‌లైనర్‌కు చేసిన రిపేర్లు కూడా పనిచేయలేదు. అలా.. వారం రోజుల కోసం వెళ్లి.. నెలల పాటు అంతరిక్షంలోనే ఉండిపోయిన సునీత విలియమ్స్.. ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్ క్రూ-10 వ్యోమ నౌకను స్పేస్‌లోకి పంపారుసునీత స్పేస్ ఎపిసోడ్‌లో గమ్మత్తైన విషయం ఏమిటంటే.. స్టార్ లైనర్ స్పేస్ షిప్‌ని టెస్ట్ చేసేందుకు వెళ్లిన సునీత, విల్మోర్.. అదే స్టార్ లైనర్ పనిచేయకపోవడంతో.. అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. ఇప్పుడు.. వాళ్లిద్దరూ క్షేమంగా భూమి మీదకు దిగి రావాలని అంతా కోరుకుంటున్నారు. నెలల పాటు అంతరిక్షంలోనే ఉండిపోవడం వల్ల.. సునీత ఆరోగ్య కాస్త క్షీణించింది. ఆవిడ బరువు తగ్గిపోయినట్లుగా తెలుస్తోంది. అంతరిక్షంలో పోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్నారని.. అందువల్ల బలహీనంగా కనిపిస్తున్నారని చెబుతున్నారు. దీర్ఘకాలంలో అంతరిక్షంలో ఉన్నవారికి.. స్పేస్ ఎనీమియా వస్తుంది. మైక్రో గ్రావిటీకి గురై.. ఎర్ర రక్తకణాల క్షీణత ఎక్కువగా ఉంటుందని వైద్య నిపుణులు అంటున్నారు. అయితే.. ఇప్పటివరకు రిలీజైన ప్రతి ఫోటోలో.. సునీత ఆత్మవిశ్వాసంతో.. చిరునవ్వుతో కనిపించారు. అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన వ్యోమగాములను ఎలాగైనా భూమిపైకి తీసుకురావాలని నాసా విశ్వ ప్రయత్నాలు చేసింది. ప్రతిసారి ఏదో ఒక ఆటంకం ఏర్పడి.. పోస్ట్ పోన్ అవుతూ వచ్చింది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ పగ్గాలు చేపట్టాక.. సునీతా విలియమ్స్, విల్మోర్‌ని.. భూమిపైకి తీసుకొచ్చే బాధ్యతను.. స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్‌కు అప్పగించారు. దాంతో.. వారి రాకపై ఓ క్లారిటీ వచ్చింది. మార్చి 19న నాసా క్రూ-10 మిషన్ ద్వారా.. వాళ్లిద్దరూ తిరిగి భూమికి వచ్చారు. 9 నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత.. ఎన్నో అనుమానాలని పటాపంచలు చేస్తూ.. సునీత, విల్మోర్ భూమిపై కాలు మోపనున్నారు. సునీతా విలియమ్స్ భారతీయ మూలాలున్న మహిళ. ఆమె తండ్రి గుజరాతీ. తల్లి ఉర్సులిన్ స్లోవేనియన్ మహిళ. సునీత అంతరిక్షంలోకి వెళ్లడం ఇది మూడోసారి. కానీ.. ఆవిడ గతంలో ఎప్పుడూ ఇన్ని రోజుల పాటు అంతరిక్షంలో ఉండలేదు. ఇప్పుడు ఆవిడ క్షేమంగా భూమిపైకి తిరిగి రావాలని అంతా కోరుకుంటున్నారు. ఎంత ఎత్తుకు ఎదిగినా.. మూలాల్ని మర్చిపోవద్దంటారు. ఈ విషయంలో.. సునీత విలియమ్స్ అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. భారతీయ మూలాలున్న ఆమె.. మన సంస్కృతిని, ఆధ్యాత్మికతను మర్చిపోలేదు. అంతరిక్షంలోకి వెళ్లినా.. భారతీయత గొప్పదనాన్ని చాటారు. ఇండియన్ యూత్‌కు.. స్ఫూర్తిగా నిలిచారు. అమెరికాలో పుట్టి పెరిగినా.. సునీతా విలియమ్స్ ఎప్పుడూ తన సాంస్కృతిక వారసత్వాన్ని మర్చిపోలేదు. ప్రతి మిషన్‌లో.. ఆమె తన భారతీయతని చాటే ప్రయత్నం చేసింది. ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కి భగవద్గీతను తీసుకెళ్లినా.. స్పేస్‌లోనే దీపావళిని జరుపుకున్నా.. ఆమె తన భారతీయ వారసత్వం పట్ల ఉన్న గౌరవాన్ని.. అనేక విధాలు ప్రదర్శించారు. బోయింగ్ స్టార్‌లైనర్‌లో అంతరిక్షంలోకి వెళ్లేటప్పుడు.. సమోసాలను తీసుకెళ్లారు. తనకెంతో ఇష్టమైన భారతీయ వంటకాల పట్ల.. ఆమెకున్న ప్రేమను వ్యక్తం చేశారు. అంతరిక్షంలో సునీతకు మరపురాని అనుభవం ఏదైనా ఉందంటే.. స్పేస్ స్టేషన్‌లో దీపావళి జరుపుకోవడమే. భారత్ నుంచి వలసెల్లిన తన తండ్రిని గుర్తు చేసుకుంటూ.. దీపావళి జరుపుకున్నారు. భూమికి 400 కిలోమీటర్ల ఎత్తులో దీపావళిని జరుపుకోవడం వల్ల.. భారతీయ వారసత్వంతో ఆమెకున్న కనెక్షన్ ఎంత గొప్పదో అందరికీ అర్థమైంది. సాంస్కృతిక మూలాల్ని..అందులోని బోధనలు.. ఆమెకు బలాన్ని, ఓదార్పును అందించాయని తెలిపారు. స్పేస్ స్టేషన్‌లో.. ఈ పవిత్ర గ్రంథాలు ఆమెకు శాంతిని చేకూర్చాయి. విశ్వంలోని సుదూర ప్రాంతాల్లోనూ లోతుగా పాతుకుపోయిన ఆధ్యాత్మికత.. ఎలాంటి మార్గదర్శకత్వాన్ని అందించగలదో సునీత చూపించారు. తన కెరీర్ అంతటా.. సునీత ఎంతోమంది భారతీయ యువతకు స్ఫూర్తిగా నిలిచారు. ఆమె సక్సెస్ స్టోరీ.. చాలా మందికి సైన్స్, టెక్నాలజీ, అంతరిక్ష పరిశోధనల్లో కెరీర్ కొనసాగించేందుకు ప్రేరణనిచ్చింది. యువత.. తమని తాము బలంగా నమ్మలని.. అ త్యున్నత శిఖరాలు చేరుకోవాలని ప్రోత్సహించారు. సునీత జర్నీ.. భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. అంకితభావం, కృషితో.. ఏదైనా సాధ్యమేనని నిరూపిస్తుంది. సునీత.. తన అంతరిక్ష ప్రయాణంలో.. వినాయకుడి విగ్రహాన్ని కూడా తీసుకెళ్లారు. గణపతి తన జీవితంలో మార్గదర్శిగా ఎలా ఉన్నాడో.. ఆమె వివరించారు. గణేశుడిని అంతరిక్షంలోకి తీసుకెళ్లడం ద్వారా.. సునీతా విలియమ్స తన భారతీయ మూలాలతో ఉన్న సంబంధాన్ని.. ఈ ప్రపంచానికి చాటి చెప్పింది. తన సంస్కృతి, ఆధ్యాత్మికతలో కొంత భాగాన్ని.. అంతరిక్షం దాకా మోసుకెళ్లింది. ఆమె ఎంత దూరం ప్రయాణించినా.. సాంస్కృతిక, ఆధ్యాత్మిక గుర్తింపు.. ఆమె ప్రయాణంలో ప్రధాన భాగంగా ఉందని తెలియజేసింది. ఈ చర్యలన్నింటితో.. భారతీయ వారసత్వంతో తనకున్న సంబంధాన్ని.. అంతరిక్షం నుంచి అందరికీ చాటి చెప్పింది సునీతా విలియమ్స్.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# మాదిగల హక్కుల కోసం నిరంతర పోరాటం



**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**

మాదిగల హక్కులను సాధించే దిశగా నిరంతర పోరాటం కొనసాగుతుందని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి (ఎంహెచ్‌పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు మైస ఉపేందర్ మాదిగ స్పష్టం చేశారు.మంగళవారం మాదిగ హక్కుల పరిరక్షణ సమితి (ఎంహెచ్‌పీఎస్)ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.సందర్భంగా హన్మకొండలోని అంబేద్కర్ సెంటర్ కేకు కోసి వార్షికోత్సవ వేడుకలు జరుపుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడారు. మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ అమలు చేసిన సిఎంకు కృతజ్ఞతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ అమలు చేయడం హర్షణీయమని, ఆయనకు మాదిగల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని మైస ఉపేందర్ మాదిగ అన్నారు. "ఉద్యోగాలు, రాజకీయాలు, విద్యా అవకాశాల్లో మాదిగలకు తగిన ప్రాధాన్యత కల్పించేందుకు నామినేటెడ్ పదవుల్లోనూ హక్కులు కల్పించాలి" అని ఆయన డిమాండ్ చేశారు.

**ఎస్సీల వర్గీకరణ సాధనలో ఎంహెచ్‌పీఎస్ పోరాటం**

ఎస్సీల వర్గీకరణ కోసం గతంలో మహానాడులు నిర్వహించామని, రాష్ట్ర వ్యాప్తంగా నిరంతరం పోరాటం చేశామని, మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని మైస ఉపేందర్ మాదిగ పేర్కొన్నారు. "మాదిగల హక్కుల కోసం గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాడిన సంఘం ఎంహెచ్‌పీఎస్ మాత్రమే" అని ఆయన స్పష్టం చేశారు.

**దళితబంధు పునరుద్ధరణ - ఉద్యోగ నియామకాల్లో న్యాయం**

గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన 'దళితబంధు' పథకాన్ని కొనసాగించాలని, అలాగే ఉద్యోగ నియామకాల్లో మాదిగలకు కేటాయించిన రిజర్వేషన్లు పూర్తిగా అమలు చేయాలని ఎంహెచ్‌పీఎస్ నేతలు ప్రభుత్వాన్ని కోరారు.

**మాదిగ అమరవీరుల విగ్రహాలు ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలి**

మాదిగ ఉద్యమం విజయాల వెనుక అమరవీరుల త్యాగం ఉన్నదని, వారిని ఎప్పటికీ గుర్తుంచుకోవాలని మైస ఉపేందర్ మాదిగ అన్నారు. "మాదిగ అమరవీరుల విగ్రహాలను ట్యాంక్‌బండ్ వద్ద ఏర్పాటు చేయాలని" ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బొల్లికొండ వీరేందర్, గజ్జల మల్లేష్, పుల్ల రమేష్ (వరంగల్ జిల్లా అధ్యక్షుడు), వంతడుపుల అవినాష్ (కరీంనగర్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షు డు), కందుకూరి ప్రభాకర్ (హనుమకొండ జిల్లా ఇంచార్జ్), మందా ఆరోగ్యం, సిలు ముల రాజు, బరిగల బాబు, ఒసేపాక రవి, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మహబూబాబాద్ పార్లమెంట్ కార్యదర్శిని కలిసిన భైరపాక ప్రభాకర్

**స్టేషన్ ఘనపూర్,మార్చి 18 (తెలంగాణ ముచ్చట్లు):**



తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ప్రేమ్ చంద్ వ్యాస్‌ను స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ నేత భైరపాక ప్రభాకర్ మర్యాద పూర్వకంగా కలిసి పార్టీ కార్య క్రమాలపై చర్చించారు.ఈ సంద ర్భంగా మహబూబాబాద్ పార్లమె ంట్ పరిధిలో తెలుగుదేశం పార్టీ కార్యకలాపాలు, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై ఇద్దరూ సమాలోచనలు జరిపారు. అనంతరం ప్రేమ్ చంద్ వ్యాస్‌ను శాలువాతో సన్మాని ంచి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రేమ్ చంద్ వ్యాస్ కూడా భైరపాక ప్రభాకర్‌ను శాలువాతో సన్మానించి ఆశీస్సులు అందజే శారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## పవన్, లోకేశ్‌కు కీలక బాధ్యతలు..?



**విజయవాడ, తెలంగాణ ముచ్చట్లు**

చంద్రబాబుదూకుడుగా ఉన్నారు. దూకుడు మీద నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఒకవైపు పాలనను పరుగులు ఎక్కిస్తూనే మరోవైపు అభివృద్ధిపై దృష్టి పెట్టారు. ఇంకోవైపు సంక్షేమ పథకాలు అమలు చేయాలని భావిస్తున్నారు. ఏకకాలంలో ఈ పనులన్నీ పూర్తి చేయాలన్న ఆలోచనతో ఉన్నారు. మరోవైపు అమరావతి రాజధాని నిర్మాణ పనులను శరవేగంగా జరిపిం చాలన్న ప్రయత్నంలో ఉన్నారు. ఇంకోవైపు పోలవరం ప్రాజెక్టు పురోగతిని మరింత ముందుకు తీసుకెళ్లాలని చూస్తున్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం పవన్తో పాటు మంత్రి లోకేష్‌కు ఆయన కొన్ని రకాల బాధ్యతలు అప్పగిం చినట్లు సమాచారం. వీలైనంతవరకూ రాజకీయ అంశాలకు సంబంధించి ఆ ఇద్దరు నేతలకు బాధ్యతలు ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది.కూటమి ప్రభుత్వానికి హనీమూన్ ముగిసింది. ఇప్ప టికే అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది కావస్తోంది. అందుకే ప్రజల ఆకాం క్షలకు తగ్గట్టు పాలనను అందించాలని చంద్రబాబు భావిస్తు న్నట్లు సమాచారం. ముఖ్యంగా సంక్షేమ పథకాలను అమలు చేయడం ద్వారా ప్రజలకు మరింత చేరువు కావాలని భావిస్తు న్నట్లు తెలుస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో మే నెల నుంచి సంక్షేమ పథకాలు అమలు చేయాలని చూస్తున్నట్లు సమాచారం. నిధుల సమీకరణతో పాటు కేంద్రంతో సమన్వయానికి చంద్రబా బు విలువైన సమయాన్ని కేటాయిస్తారని తెలుస్తోంది.మరోవైపు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి బలంగా వచ్చేందుకు ప్రయ త్నాలు ముమ్మరం చేస్తోంది. రాజకీయంగా కూడా కూటమికి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తే అవకాశం ఉంది. ఇంకో వైపు టిడిపి, జనసేన మధ్య విభేదాలు ప్రారంభమైనట్లు కనిపిస్తున్నా యి. ఇటువంటి సమయంలో చంద్రబాబు పూర్తిస్థాయిలో రాజకీ య అంశాలపై దృష్టి పెట్టె పరిస్థితి లేదు. అందుకే జనసేన నుంచి పవన్, టిడిపి నుంచి లోకేష్ రాజకీయ అంశాలకు సంబంధించి బాధ్యతలు తీసుకుంటారని తెలుస్తోం ది. ఇప్పటికే పవన్ కళ్యాణ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విష యంలో ఒకటికి రెండుసార్లు పార్టీ శ్రేణులకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీతో ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించు కుందామని.. మరోసారి జగన్మోహన్ రెడ్డికి చాన్స్ ఇస్తే ఇబ్బందులు పడాల్సి ఉంటుందని కూడా పవన్ హెచ్చరిం చారు..అదే సమయంలో లోకేష్సైతం టిడిపి శ్రేణులను కట్టడి చేసే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. కూటమి మరో 15 ఏళ్లపాటు కొనసాగాలని చంద్రబాబు బలంగా విశ్వసిస్తున్నారు. దానిని చెప్పే పరిస్థితి ఉండకూడదని లోకేష్ సైతం పార్టీ శ్రేణులను సర్దుబాటు చేస్తున్నారు. ఎన్నికలకు ఇంకా నాలుగు సంవత్సరాల సమయం ఉంది. రెండు పార్టీల మధ్య చిచ్చుపెట్టేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రయత్ని ంచే అవకాశం ఉంది. అందుకే తెలు గుదేశం పార్టీ పరంగా ఆ పరిస్థితి రాకుండా ఉండేందుకు లోకేష్ తనవంతుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఎవరికివారుగా తమ పార్టీలను బలోపేతం చేస్తూనే.. సమన్వయంతో ముందు కెళ్లాలని భావిస్తున్నారు.చంద్రబాబు ఆ ఇద్దరు నేతలకు బాధ్యతలు అప్పగించారు. మరి వారుఎంతవరకు వర్కౌట్ చేస్తారో చూడాలి.

## కేసీఆర్ పాపాల చిట్టా ఏంటి?

మొదటిపేజీ తరువాయి

అప్పులు 8,19,151 కోట్లు అయ్యాయన్నారు. ఇక తమ ప్రభుత్వం 1,53,359 కోట్ల అప్పులు చేసిందని, ఇందులో కేసీఆర్ చేసిపెట్టిన అప్పుకు 15 నెలల్లో చెల్లించింది 88,591 కోట్లు, వడ్డీలకు 64,768 వేల కోట్లు ఇచ్చామన్నారు. ఇవన్నీ పోతే తమ ప్రభుత్వం చేసిన అప్పు 4,682 కోట్లు మాత్రమే అని క్లారిఫికేషన్ ఇచ్చారు.సీఎం పదేపదే ఢిల్లీ వెళ్తున్నారంటూ బీఆర్ఎస్ ప్రచారం చేస్తోంది. వాటికి కూడా సీఎం గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం 15 నెలల్లో 32 సార్లు ఢిల్లీకి వెళ్లి మూడుసార్లు ప్రధాన మంత్రిని కలవడాన్ని గుర్తు చేస్తున్నారు. అటు ఫామ్ హౌస్‌లో క్యాప్సికం పండిస్తే ఎకరాకు కోటి రూపాయల ఆదాయం వస్తుంటే.. అదే ఫార్ములా రైతులు, యూత్ కు చెప్పాలని సవాల్ చేస్తున్నారు సీఎం.తెలంగాణ ఆదాయాన్ని పెంచి, ప్రజలకు పంచాలనే ఆలోచనతో ఉన్నామంటున్నారు సీఎంసో గ్రౌండ్ క్లియర్‌గా ఉంది. మ్యాటర్ రెడీగా ఉంది. ఇప్పుడు వచ్చింది ఇంటర్వెల్ మాత్రమే. పిక్చర్ అబీ బాకీ హై అంటున్నారు సీఎం. కేసీఆర్ ఆస్తుల చిట్టాను బయటికి తెస్తారా? గత పదేళ్ల పాలనలో జరిగినవి మరింతగా సాక్షాలతో బయటపెడుతారా? మరి 19, 20 తేదీల్లో ఏం జరుగుతుందో చూడాలి.



## హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

వ్యక్తిని గొడ్డలితో దారుణంగా నరికి చంపిన కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ సత్తుపల్లి 6వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎం.శ్రీనివాస్ మంగళవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. పాత కక్షల నేపథ్యంలో 19.2.2023న కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన పాటిబండ్ల శ్రీనివాసరావు ను అదే గ్రామానికి చెందిన అతడి బంధువు పాటిబండ్ల శివ చెన్నూరు - రంగాపురం రోడ్డుపై కత్తితో దారుణంగా నరికి చంపాడని మృతుడి భార్య కృష్ణమ్మ కల్లూరు ఠాణాలో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ప్రధాన నిందితుడు శివతోపాటు అతడి తల్లి రమాదేవి, తండ్రి అర్జున రావు, నూతలపాటి నారాయణరావు, పస్తం రంగారావు మొత్తం ఐదుగురు నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు పూర్వపరాలు, సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం ఎ1 శివ, ఎ5 రంగారవులపై నేరం రుజువు కావడంతో పై విధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ అబ్దుల్ బాషా వాదించగా ఐవోలుగా హనోక్ (సీఐ), రఘు (ఎస్సై), సిడిఓ మల్లికార్జునరావు సహకరించారు. వీరిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

**టెస్లా అమ్మకానికి కార్లు సిద్ధం**

ముంబై మార్చి 18, (న్యూస్ పల్స్)

ప్రపంచ కుబేరుడు అయిన ఎలాన్ మస్క్ సంస్థ అయిన టెస్లా కంపెనీ కార్ల అమ్మకానికి భారత్ లో రంగం సిద్ధం అయింది. ఇందులో భాగంగా ఇప్పటికే ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ లోని సుమారు 4వేల చదరపు అడుగులకు పైగా ఆస్తిని లీజుకు తీసుకుంది. ఇందులోనే టెస్లా కొత్త కార్ల షో రూం ప్రారంభించనుంది. ఈ షో రూం నెలవారీ అద్దె కోసం రూ.35,26,665 చెల్లిస్తుంది. కంపెనీ రూ. 2,11,59,990సెక్యూరిటీ డిపాజిట్ కూడా చెల్లించింది. ఈ నేపథ్యంలో టెస్లా ఇండియాలోకి ప్రవేశం అనేది లాంఛనం అని చెప్పవచ్చు.

దీంతో దీనికి సంబంధించి అన్ని సన్నాహాలు చేస్తుంది సంస్థ. తాజాగా ఇండియాలో రెండు ఎలక్ట్రిక్ కార్ల అమ్మకాల కోసం సర్టిఫికేషన్, హోమోలోగేషన్ ప్రక్రియను కూడా ప్రారంభించింది. దేశంలో కార్లను అమ్మే ముందు సర్టిఫికేషన్, హోమోలోగేషన్ ప్రక్రియ తప్పనిసరి.అందుకనే టెస్లా ఇండియా మోటార్ అండ్ ఎనర్జీ ప్రై.లిమిటెడ్ ఇండియాలో మోడల్ వై, మోడల్ 3 కార్ల హోమోలోగేషన్ ప్రక్రియ కోసం దరఖాస్తు చేసుకుంది.హోమోలోగేషన్ అనేది ఒక వాహనం రోడ్డు మీద ప్రయాణించడానికి యోగ్యమైనదని.. ఇండియాలో తయారు చేసిన లేదా దేశంలోకి ఇంపోర్ట్ చేసుకున్న అన్ని వాహనాలకు విధించిన నిబంధనలకు అనుగుణంగా ఉందని ధృవీకరించే ప్రక్రియ. కేంద్ర మోటారు వెహికల్ రూల్స్ కు అనుగుణంగా ఉద్గారం, సేఫ్టీ, రోడ్డు యోగ్యత పరంగా వెహికల్ ఇండియా మార్కెట్ అవసరాలకు సరిపోతుందని సదరు ప్రభుత్వ శాఖ నిర్ధారించాలి.ప్రపంచంలోనే భారత్ మూడో అతి పెద్ద కార్ల మార్కెట్. అమెరికాన్ కంపెనీ టెస్లా అడుగుపెట్టడానికి ట్రై చేస్తూనే ఉంది. దీనికి సంబంధించిన ఇరుపక్షాల మధ్య ఒప్పందాలు పూర్తయ్యాయి.కాబట్టి త్వరలోనే టెస్లా కార్లు మన దేశంలోకి అమ్మకానికి రాబోతున్నాయి. అయితే టెస్లా తయారీ ప్లాంట్ ఇండియాలో ప్రారంభిస్తారా?.. లేదా? అనే దానికి సంబంధించిన వివరాలు ప్రస్తుతానికి అందుబాబులో లేవు. ప్రస్తుతం అమెరికాలో టెస్లా చౌకైన కారు.. 'మోడల్ 3' ధర ఫ్యాక్టరీ స్థాయిలో దాదాపు 35,000 డాలర్లు (భారత మార్కెట్లో సుమారు రూ.30.4 లక్షలు). ఇండియాలో దిగుమతి సుంకాలను 15-20 శాతానికి తగ్గించడంతో పాటు, రోడ్ ట్యాక్స్, ఇన్సూరెన్స్ వంటి అదనపు ఖర్చులతో కలిపి ఆన్-రోడ్ ధర 40,000 డాలర్లు లేదా దాదాపు రూ. 35నుంచి 40 లక్షలుగా తయారైంది. టెస్లా మోడల్ వై ధరలు రూ.70 లక్షల నుంచి ప్రారంభమయ్యే అవకాశం

## సమాజంలోని సమస్యలను వెలికితీయడంలో జర్నలిస్టులదే కీలక పాత్ర



**-జర్నలిస్టులు తమ ఆరోగ్యం పై శ్రద్ధ కలిగి ఉండాలి**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో మంగళవారం వనపర్తి జిల్లా చిట్యాల గ్రామ శివారులోని దేశినేని శ్యామలమ్మ ఫంక్షన్ హాల్లో మెడికోవర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ వారి సహకారంతో జిల్లాలోని జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. టీయూడబ్ల్యూజే (ఐజెయూ) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య పరీక్షలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, ఎన్నో సమస్యల్ని వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కారం దిశగా చొరవ చూపుతారని చెప్పారు. మన దేశంలో ఎంతోమంది గొప్ప జర్నలిస్టులు ఉన్నారని, పెద్ద పెద్ద కుంభకోణాలను బయట పెట్టడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. జర్నలిస్టులు సమయాభావం లేకుండా పని చేస్తుంటారు కాబట్టి, వారి సొంత ఆరోగ్యంపైన సైతం శ్రద్ధ వహించాలని సూచించారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించకపోతే డయాబెటిస్, బిపి, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల దృష్టి సారించాలన్నారు. శారీరకంగా ఫిట్ గా ఉండడం అనేది చాలా ముఖ్యమని, ఎన్ని కోట్లు పెట్టిన కొనలేనిది ఆరోగ్యమేనని కాబట్టి జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. నిత్యం వ్యాయామం చేయడంతో పాటు, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. వ్యాయామం చేయడానికి తీరికలేని పరిస్థితుల్లో కనీసం ఫోన్లో మాట్లాడేటప్పుడు అయినా వాకింగ్ చేయడం ఉత్తమమని సూచించారు. నిత్యం వాకింగ్ చేయడం, వ్యాయామం చేయడం వల్ల అనేక వ్యాధుల్ని దరిచేరనీయకుండా చేయవచ్చని అన్నారు. ఏదైనా వ్యాధిని ముందుగానే గుర్తించడం ఉత్తమం అని, అందులో భాగంగానే జర్నలిస్టులు ఈ మెడికల్ క్యాంపు సద్వినియోగం చేసుకొని తమ జీవనశైలిలో మార్పులు చేసుకోవడం మేలని చెప్పారు. జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎన్నో మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయని కలెక్టర్ గుర్తు చేశారు. మిషన్ మధుమేహ, టీబీ స్క్రీనింగ్ వంటి కార్యక్రమాలతో ఉచితంగా ఇంటింటికి వెళ్లి ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వీటన్నిటిని అందరూ సద్వినియోగం చేసుకోవడమే, ప్రజల్లోకి కూడా తీసుకువెళ్లాలని కలెక్టర్ సూచించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి పి సీతారాం మాట్లాడుతూ.. ఆరోగ్యం అనేది ప్రతి ఒక్కరికి ఎంతో ముఖ్యమని, మంచి జీవన శైలిని పాటించడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని చెప్పారు. జిల్లాలో ప్రభుత్వం ద్వారా నాణ్యమైన విద్య, వైద్యం అందించబడుతుందని ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రజల్లోకి కి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. మీడియా వారు సమాజంలో ఉన్న సమస్యల్ని పత్రికల్లో రాయడం ద్వారానే ఉన్నతాధికారులకు విషయాలు తెలుస్తాయని, తద్వారా అవి పరిష్కారం అవుతాయని చెప్పారు. కేవలం సమస్యలే కాకుండా ప్రభుత్వం చేసే మంచిని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

టి యు డబ్ల్యూ జే రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో టి యు డబ్ల్యూ జె ప్రారంభమై 70 సంవత్సరాలు పైగా అవుతోందని, ఉమ్మడి జిల్లాలో 40 సంవత్సరాలుగా జర్నలిస్టుల సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కరోనా కష్టకాలంలో జర్నలిస్టుల కుటుంబాలకు నిత్యవసర సరుకులను అందించడమే కాకుండా, వైద్య పరంగా కూడా సహకారం అందించినట్లు చెప్పారు. జిల్లా వైద్యశాఖ అధికారులు కూడా సహాయం కోరిన వెంటనే ఆ సమయంలో స్పందించి జర్నలిస్టులకు ఇంటికి వచ్చి మరి సహాయం చేశారని తెలిపారు. జర్నలిస్టులకు ఎప్పుడు ఆపద వచ్చినా ఆర్థికంగానే కాకుండా అండగా కూడా ఉంటుందని చెప్పారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అనేక మంచి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. జిల్లా కలెక్టర్ వైద్యరంగంపై ప్రత్యేక చొరవ తీసుకొని అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. నిత్యం ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి జిల్లా వైద్యశాఖను బలోపేతం చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో భారీగా ప్రసవాలు జరుగుతున్నాయని చెప్పడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న పరీక్షలు ప్రైవేటు ఆసుపత్రిలో చేయించుకుంటే ?10,000 ఖర్చు అవుతుందని, కాబట్టి ఇప్పుడు ఇక్కడ ఉచితంగా వచ్చిన ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీనియర్ జర్నలిస్టు మల్యాల బాలస్వామి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడానికి జర్నలిజం గొప్ప అవకాశం అని భావించి, వనపర్తి జిల్లాలో దాదాపు 40 ఏళ్ల నుంచి జర్నలిస్టుగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, మంచి ఆరోగ్యంతో జర్నలిస్టులు అందరూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వారు యూనియన్ తరపున జిల్లా కలెక్టర్‌ను శాలువాతో సన్మానించారు. అదేవిధంగా డిపిఆర్ఓ సీతారాంను, జిల్లా వైద్య శాఖ అధికారి శ్రీనివాసులును, మెడికవర్ ఆసుపత్రి కార్డియాలజిస్ట్ దయా వాస్వనిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమ నిర్వహణను ముందుండి నడిపించిన జర్నలిస్టులు బొడ్డుపల్లి లక్ష్మణ్, మన్యం, తైలం అరుణ్ రాజ్ , గంధం దినేష్, కుమార్ లను కలెక్టర్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ ప్రతినిధులు, జర్నలిస్టులు, వైద్యశాఖ అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీలో చేరిన ఎంఎల్‌హెచ్‌పి ఉద్యోగులు..

**ఎంజీఎం, తెలంగాణ ముచ్చట్లు :**
నేషనల్ హెల్త్ మిషన్‌లో గత మూడు సంవత్సరాల నుండి ప్రైమరీ హెల్త్ సెంటర్ స్థాయిలో ప్రజానీకానికి వైద్య సేవలు అందిస్తున్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ (ఎంఎల్‌హెచ్‌పి)లకు రూ. 44 వేల వేతనంతోపాటు ఉద్యోగ భద్రతను కల్పించాలని నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ప్రభుత్వాన్ని డిమా ండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు సి.హెచ్ రాజారెడ్డి పాల్గొని మాట్లాడారు.. సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం ఉద్యోగులందరికీ సమాన పని సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. మంగళవారం మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ జనగాం జిల్లా స్థాయి సమావేశం గబ్బేట గోపాలరెడ్డి భవన్‌లో జ్యోతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రామ రాజేష్ ఖన్నా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... కనీస వేతన చట్టం ప్రకారం జీతాలు అమలు చేయకుండా అతి తక్కువ జీతాలతో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. డ్యూటీ చార్ట్ ప్రకారం విధులు చేయించకుండా అనేక రకాల క్రింది స్థాయి పనులను వారిపై రుద్దుతూ పని భారాన్ని పెంచటం అన్యాయమని ఆయన తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. బి.ఎస్సీ. నర్సింగ్, జనరల్ నర్సింగ్, విద్యార్హతతో, డిస్ట్రిక్ సెలక్షన్ కమిటీ ద్వారా ఎన్నిక చేయబడినటువంటి ఎంఎల్‌హెచ్‌పి ఉద్యోగులకు కనీస వేతనం రూ.44 వేలు ఇవ్వవలసి ఉండగా కేవలం 29 వేల 900 జీతం మాత్రమే చెల్లిస్తూ అధిక పనిభారాన్ని వారిపై మోపుతూ అన్ని స్థాయిలో పనులు వారితో చేయించుకోవడం అన్యాయమన్నారు. ఉద్యోగులకు న్యాయం జరిగే వరకూ ఎఐటియూసి అండగా ఉండి పోరాటం నిర్వహిస్తుందని తెలియజేశారు. ఇతర రాష్ట్రాలలో ఇస్తున్న మాదిరి మన రాష్ట్రంలో కూడా ఎన్‌హెచ్‌ఎంలో పనిచేస్తున్న ఉద్యోగులకు 5శాతం పర్ఫా ర్మెన్స్ బేసిడ్ ఇన్సెంటివ్స్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశం అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



అధ్యక్షులుగా మహేష్ నాయక్, ఉపాధ్యక్షులుగా పులి లావణ్య, ఉపాధ్యక్షులుగా బొల్లం జెస్సికా, ప్రధాన కార్యదర్శి కీర్తన, ప్రవళిక సహాయ కార్యదర్శిగా ప్రశాంత్ కోశాది ,కారిగా శిరీష మమత ముఖ్య సలహాదా రులుగా గంగరబోయిన జ్యోతి, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.లిఖిత రాణి, తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జనగాం జిల్లా అధ్యక్షురాలు జ్యోతి, ఏ.గణేష్, పాల్గొన్నారు.

# అసెంబ్లీ బడ్జెట్లో రూ 26 వేలు ప్రత్యేక పద్దు ప్రకటించాలి



**వరంగల్,తెలంగాణ ముచ్చట్లు :**
వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట ఆధ్వర్యంలో మునిసిపల్ కార్మికులు మహా ధర్నా నిర్వహించారు. ఈ యొక్క ధర్నాకి సిఐటీయూ మున్సిపల్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బరుపట్ల మహేష్, వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను ప్రకాష్, అధ్యక్షత వహించగా, సిఐటియూ రాష్ట్ర ఉపాధ్యక్షులు టీ ఉప్పలయ్య ముఖ్యఅతిథిగా హాజరై ధర్నాను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా టి ఉప్పలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాల్ కార్మికులు తమ ఆరోగ్యాలను పాడు చేసుకుని ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ నిద్రాహారాలను మాని ఎండ వాన చలి ని తట్టుకొని కష్టపడి ప్రజలకు సేవలు అందిస్తున్న గత బిఆర్ఎస్ ప్రభుత్వం గానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గానీ మున్సిపల్ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా లేదా ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్లుగా 21000 వేలు అమలు చేయకుండా మునిసిపల్ కార్మికుల జీవితాలతో ప్రభుత్వాలు చలగాటమాడుతున్నాయని ఉప్పలయ్య తీవ్రంగా విమర్శించారు కావున మార్చి 19న రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెడుతున్న బడ్జెట్లో మున్సిపల్ కార్మికులకు 26,వేలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వరంగల్ కార్పొరేషన్‌లో గత కౌన్సిల్లో వేతనాలు పెంచుతూ తీర్మానం చేసి ఆమోదించిన 452 మందికి 16600/రూ.లు, డ్రైవర్లకి 20500/రూ.లు ఫిబ్రవరి నెల నుండి అమలు చేయాలని కార్పొరేషన్ ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఏప్రిల్ ఫస్ట్ నుండి ఒక్కపూట పనులు ఎండలు మండిపోతున్నం దువల్ల, ఉదయం 10 గంటల వరకే పనులు చేయించాలని టీ ఉప్పలయ్య డిమాండ్ చేశారు. అలాగే మున్సిపల్ కార్మికులకు ఇవ్వాల్సిన చెప్పులు కొబ్బరి నూనె సబ్బులు ఇతర మెటీరియల్స్ గత మూడు సంవత్సరాలుగా ఇవ్వడం లేదని ఎన్నిసార్లు అడిగినా ఇవ్వడం లేదని కార్పొరేషన్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ఎండ నుండి రక్షణ పొందడానికి వెంటనే క్యాపులు ఇవ్వాలని, భోజనం మజ్జిగ వాటర్ సప్లై చేయాలని టి ఉప్పలయ్య డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం ఏసి, సిఎం హెచ్‌ఓకి 9 డిమాండ్లతో కూడిన మెమోరాండం ఇవ్వగా, సిఐటియు యూనియన్ లీడర్లతో ఏసీ మరియు సీఎంహెచ్వో చర్చలు జరిపినారు. అధికారులు యూనియన్ నాయకులతో జరిపిన చర్చల్లో కాల పరిమితితో కూడిన టైం బాండ్ ఒప్పందాలు చేయడం జరిగింది.

1) 26,000 కనీస వేతనం, దశలవారీగా పెర్మనెంట్ డిమాండ్లను తమ పరిధిలో లేనందున, ప్రభుత్వానికి రాస్తామని,

2) మిగతా లోకల్ సమస్యలను కొన్నింటిని పరిష్కరిస్తామని టైం బౌండు తో ఒప్పందం చేయడం జరిగింది. 452 మంది కార్మికులకు ఫిబ్రవరి, ఏరియర్స్, మార్చి నుండి పెరిగిన వేతనాలు ఇస్తామని అధికారులు చెప్పడం జరిగింది, డ్రైవర్లకి పెరిగిన వేతనాలను త్వరలోనే అమలు చేస్తామని, పిపి కిట్స్, చెప్పులు నూనెలు సబ్బులు ఏప్రిల్ 10 వరకు కార్మికులందరికీ అందజేస్తామని ఒప్పందం కుదిరింది. అలాగే స్వచ్ఛ ఆటో, మలేరియా, హార్టికల్చర్ కార్మికులను ఔట్‌సోర్సింగ్ కార్మికులుగా గుర్తించడానికి ప్రభుత్వానికి రాస్తామని హామీ ఇచ్చారు. మేడారం జాతరలో చేసిన పనులకు డబ్బులు వెంటనే కార్మికుల ఖాతాల్లో వేస్తామని అధికారులు చెప్పారు. కార్మికుల రీప్లేస్మెంట్ మార్చి 21న కమిటీ సమావేశం జరిపి రీప్లేస్మెంట్ చేస్తామని హామీ ఇచ్చారు. ఇవన్నీ, స్వయానా ఏసీ సీఎం హెచ్వో ధర్నా వద్దకు వచ్చి మున్సిపల్ కార్మికులతో అధికారులు యూనియన్ నాయకులతో ఒప్పందం జరిగిన సమస్యలను చెప్పడం జరిగింది. జరిగిన ధర్నా సందర్భంగా అధికారులతో జరిగిన చర్చల్లో పరిష్కరిస్తామన్న టైంకి పరిష్కరించకపోతే సిఐటియు ఆధ్వర్యంలో నిరవధిక పనుల బంధు కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో సిఐటియు వరంగల్ జిల్లా నాయకుడు సింగారపు బాబు, యాస బాబు, సింగారపు కృష్ణ, సందెల బిక్షపతి, జీవన్, సువర్ణ, శ్రీలత, రాధిక, ఎంత ఎండలు ఉన్నా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

**పరకాల, తెలంగాణ ముచ్చట్లు :**
పత్తిపాక గ్రామానికి చెందిన విలేకరి అనే చెప్పుకొని తిరిగే గిరబోయిన రాజు ట్రాక్టర్ డ్రైవర్లపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలని గ్రామానికి చెందిన కోమల్‌రెడ్డి యాదగిరి మహేష్‌లు పేర్కొన్నారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం పత్తిపాక గ్రామంలో రైతుల అవసరాల కోసం ట్రాక్టర్ డ్రైవర్లు 600 రూపాయల చొప్పున ఒక ట్రిప్పు మొరం పోశారని గ్రామానికి చెందిన రైతులు వాపోయారు. కానీ ఇదే గ్రామానికి చెందిన విలేకరి అని చలామణి అవు తున్న గిరబోయిన రాజు ట్రాక్టర్ ట్రిప్పు మొరం పోస్తే 150 రూపాయల కమిషన్ అదనంగా రైతుల దగ్గర నుండి ట్రాక్టర్ డ్రైవర్లు తీసుకుం టున్నారని గ్రామంలో తప్పుడు ప్రచారం చేస్తూ ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. రాబోయేది వర్షాకాలం కాబట్టి ముందస్తుగా ట్రాక్టర్ డ్రైవర్ల సహకారంతో రైతులు ఇంటి ముందు మొరం పోయించుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. ట్రాక్టర్ డ్రైవర్లు వైద్యుల దేవేందర్ రెడ్డి, గంట రాము, అన్నెబోయిన కిషన్, అజయ్, నవీన్‌లు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న రైతులకు మొరం అవసరం ఉందని తెలు సుకుని గిట్టుబాటు కాకపోయినా మొరం పోసినట్లు తెలిపారు. కానీ విలేకరులమని అర్ధ రాత్రి ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేశారని అన్నారు. డబ్బులు ఇవ్వనందుకే తప్పుడు వార్తలు రాసి అధికారులను తప్పుదోవ పట్టించి గ్రామంలో ట్రాక్టర్ డ్రైవర్లపై విషప్రచారం చేయడం సరికాదన్నారు. గ్రామంలో ట్రాక్టర్ డ్రైవర్లతో రైతులకు అవినాభావ సంబంధం ఉంది కాబట్టే గిట్టుబాటు కాకపోయినా మొరం పోశామన్నారు. విలేకరి ముసుగులో బెదిరింపులకు గురిచేసి ట్రాక్టర్



డ్రైవర్లను రైతులను డబ్బులు ఇవ్వాలని ఫోన్లు చేసి బెదిరించడం సిగ్గుచేటన్నారు. గ్రామంలో జరిగే అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తే అభివృద్ధి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. విలేకరినని పత్తిపాక గ్రామాన్ని టార్గెట్ చేసి వార్తలు రాయడం దేనికి నిదర్శనమన్నారు. విలేకరి ముసుగులో చేసే తప్పుడు ప్రచారాలకు అడ్డుకట్ట వేయకపోతేప్రజలచేతిలో గుణపాఠం తప్పదన్నారు.

# ఒక్క ఆర్డర్ తో 41దేశాలకు షాక్ ఇచ్చిన ట్రంప్.

**న్యూఢిల్లీ, తెలంగాణముచ్చట్లు :**
అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తిరిగి అధికారం చేపట్టిన తర్వాత దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ట్రంప్ ప్రభుత్వం త్వరలో 41 దేశాలపై కఠినమైన ఆంక్షలు విధించాలని పరిశీలిస్తో ంది. పదుల కొద్ది దేశాల పౌరుల పై ట్రావెల్ బ్యాన్ విధించే అవకాశం ఉన్నట్లు ఇంటర్నల్ మెమో డజన్ల కొద్దీ దేశాల పౌరులపై ప్రయాణ నిషేధం విధించే అవకాశం ఉన్నట్లు తన నివేదికలో తెలిపింది. ఇందుకు సంబంధించి ఇంటర్నల్ మెమో ఒకటి బయటికొచ్చింది. ఈ మెమోరాండంలో 41 దేశాల లిస్ట్ ఉంటుంది. ఈ దేశాలన్నింటినీ మూడు వేర్వేరు గ్రూపులుగా విభజించారు. ఈ జాబితాలో పాకిస్తాన్ పేరు కూడా ఉంది. ఇందువల్ల పాక్ పౌరులు ఇక మీదట అమెరికాలో అడుగు పెట్టలేరు. ఫస్ట్ గ్రూపులో 10 దేశాలు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, సిరియా, క్యూబా, ఉత్తర కొరియా. ఈ దేశాల పౌరులకు వీసాలు పూర్తిగా బ్యాన్ చేయనున్నారు. రెండో గ్రూపులో ఐదు దేశాలు ఉన్నాయి: ఎరిట్రియా, హైతీ, లావోస్, మయన్మార్, దక్షిణ సూడాన్. ఈ దేశాలు పాక్షిక నిషేధాన్ని ఎదుర్కోనున్నాయి. ఇది టూరిజం, స్టూడెంట్ వీసాలతో పాటు ఇతర వలస వీసాలను కూడా ప్రభావితం చేస్తుంది. అయితే కొన్ని సందర్భాల్లో మినహాయింపులు ఉండవచ్చు. మూడో గ్రూపులో బెలారస్, పాకిస్తాన్, తుర్క్మెనిస్తాన్ వంటి దేశాలు సహా 26 దేశాలు ఉన్నాయి. ఈ దేశాల పౌరులకు వీసాలు జారీ చేయడంపై పాక్షిక నిషేధం ఉండనుంది. అయితే, ఈ దేశాలకు 60 రోజుల్లోపు భద్రతా లోపాలను తొలగించే అవకాశం ఇవ్వనున్నాయి. ఈ జాబితాలో మార్పులు సాధ్యమేనని ఓ అమెరికన్ అధికారి తెలిపారు. అంటే ఇంకా కొన్ని కొత్త దేశాలను యాడ్ చేయవచ్చు.. లేకపోతే కొన్ని దేశాలను తొలగించవచ్చు. ప్రభుత్వం ఆమోదం పొందిన తర్వాతే తుది జాబితా రిలీజ్ అవుతుంది. ట్రంప్ పరిపాలన వీసా ఆంక్షలు విధిస్తే అదేమీ కొత్త విధానం కాదు. తన మొదటి టర్మ్ లో డొనాల్డ్ ట్రంప్ ఏడు ముస్లిం మెజారిటీ దేశాల పౌరులపై ట్రావెల్ బ్యాన్ విధించారు.


దీనిని 2018లో సుప్రీంకోర్టు సమ ర్థించింది. అధ్యక్షుడైన వెంటనే డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. ఇది అమెరికాలోకి ఎంట్రీ ఇవ్వా లని అనుకునే విదేశీ పౌరుల భద్రతా తనిఖీల ను మరింత కఠినతరం చేయాలని పిలుపు నిచ్చిం ది. ఈ ఉత్తర్వు ప్రకారం మార్చి 21 నాటికి అనేక మంది క్యాబినెట్ సభ్యులను దేశాల జాబితాను సిద్ధం చేయాలని కోరారు. ఆ దేశాల పౌరులట్రావెల్‌ను పాక్షికంగా లేదా పూర్తిగా నిషేధించాలని చూస్తున్నారు. ఇది కాకుండా అక్టోబర్ 2023లో ఇచ్చిన ప్రసంగంలో అమెరికా భద్రత దృష్ట్యా గాజా స్ట్రిప్, లిబియా, సోమాలియా, సిరియా, యెమెన్, ఇతర సున్నితమైన ప్రాంతాల నుండి వచ్చే ప్రజలను నిషేధిస్తానని ట్రంప్ హామీ ఇచ్చారు.



# ఫొటో జర్నలిస్టులకు సన్మానం

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు**
బషీర్ బాగ్‌లోని సురవరం ప్రతాప్‌రెడ్డి ఆడిటోరియంలో, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) అనుబంధ సంఘం తెలంగా ణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన ఉత్తమ ఫోటో జర్నలిస్టు అవార్డుల కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న వరంగల్ ఫొటో జర్నలిస్టులు వీరగోని హరీష్, గొట్టె వెంకన్న, దాసరి శ్రీనివాసులు లను గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించా రు. ముగ్గురు ఫొటో జర్నలిస్టులకు శాలువాలు కప్పి, మెమెంటోలను అందించి సత్కరించారు. పత్రికల్లో వచ్చే వార్తల్లో ఫొటోలకు ప్రత్యేక స్థానముందని, ఎన్నో పదాల్లో చెప్పలేని భావాలను ఒక్క ఫోటో ద్వారా చెప్పవచ్చని అన్నారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ సభ్యులైన ఫొటో జర్నలిస్టులు గవర్నర్ చేతులమీదుగా అవార్డులు అందుకోవటం గర్వకారణమని అన్నారు. ఫొటో జర్నలిస్టుల కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహిం చిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీకి, ప్రధాన కార్యదర్శి రాంనారాయణకి, ఫొటో జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గంగాధర్, కేఎన్ హరి గారలకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు బొడిగె శ్రీను, యంసాని శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ గుంటి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కృత్యాధార పద్ధతి విద్యార్థులకు మేలు జరుగుతుంది..



**ఖిలావరంగల్, తెలంగాణ ముచ్చట్లు :**
కృత్యాధార పద్ధతి విద్యార్థులకు బోధించడం వారికి మేలు జరుగుతుందని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు పి మధుసూదన్ అన్నారు. ట్రస్మా (వడుప్సా), సైన్స్ అకాడమీ, టెక్ మహేంద్ర ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులకు 4రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది. మంగళవారం నగరంలోని ఉర్సుగుట్ట వద్ద గల జేఎస్ఎం పాఠశాలలో ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ రమేష్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లలను అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. కృత్యాధార పద్ధతితో విద్యార్థులకు బోధించడం, వారికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. మారుతున్న కాలానికి అనుగు ణంగా విద్యార్థులకు తమకు అందుబాటులో ఉన్న వస్తువులతో బోధించడం విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ రావు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే ప్రైవేటు పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం ట్రస్మా కే సాధ్యమైందని ధీమా వ్యక్తం చేశారు. శిక్షణ తీసుకున్న ఉపాధ్యాయులు తమ తమ పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు వారు నేర్చుకున్న శిక్షణ పద్ధతులతో బోధించి విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేయాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్‌గా పి స్రవంతి, రిసోర్స్ పర్సన్స్‌గా డాక్టర్ తుర్కీ, డాక్టర్ రేవతి, డాక్టర్ సత్యానంద్, అబూబకర్, అమీర్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్ రెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ టామీ, ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ, కార్యవర్గ సభ్యులు సురేష్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మచ్చిక వెంకటేశ్వర్లు, ప్రెస్ అండ్ మీడియా కన్వీనర్ పంచకం నర్సయ్య, వర్ధన్నపేట మండల జోన్ ప్రధాన కార్యదర్శి హరికుమార్, వివిధ పాఠ శాలల కరస్పాండెంట్లు, సైన్స్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్‌ను కలసిన ఏసీబీ అధికారులు

**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**
వరంగల్ పోలీస్ కమిషనర్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సన్ ప్రీత్ సింగ్‌ను ఉమ్మడి వరంగల్ జిల్లా ఏసీబీ అధికారులు డిఎస్పీ సాంబ య్య, ఇన్‌స్పెక్టర్లు ఎస్.రాజు, ఎల్.రాజు మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పోలీస్‌కమిషనర్ పలు విషయాలపై ఏసీబీ అధికారులతో ముచ్చటించారు.

## బీసీ బిల్లు ఆమోదించడాన్ని స్వాగతిస్తున్నాం

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :**

బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రాజకీయ రిజర్వేషన్ లను 42 శాతం పెంచుతూ నిన్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం హర్షనీయ మని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు, ఈ చట్టం బీసీల మొదటి పోరాట విజయం అని ఆయన ప్రకటించారు.. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ చట్టం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్కి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్కు, ఇదే సమయంలో ఈ బిల్లుకు బేషరతుగా మద్దతు తెలిపిన బిఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ పార్టీల నేతలకు సమస్త బీసీ సమాజం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతు న్నామని ఆయన తెలి పారు. బీసీ బిల్లు ఆమోదం తదుపరి అమలు కోసం ఢిల్లీ కేంద్రంగా జరిగే పోరాటం పైన అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని ఆయన కోరారు.

## ఏఐ ద్వారా విద్యార్థులకు సులభతరంగా విద్య బోధన

**పెద్దపల్లి జిల్లాలో 20 పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టు కింద అమలు**

**రామగుండం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, తెలంగాణ ముచ్చట్లు :**

సర్కారు బడిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేథ)ను వినియోగిస్తూ విద్యార్థులకు సులభతరంగా విద్య బోధన చేసేందుకు చర్య లు చేపట్టామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం మండలం గాంధీ పార్క్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,ఉర్దూ మీడియం ఎంపిపిఎస్ స్కూల్, ఇంగ్లీష్ మీడి యంలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఎఐ విద్యా బోధన కోసం ఆయా పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌లను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ (ఏ.ఐ) ను వినియోగిస్తూ విద్యార్థుల ఆకట్టుకునేలా సు లభ రీతిలో బోధన ప్రారంభించాలని అన్నారు. విద్యార్థులకు మంచి లెర్నింగ్ ఎక్స్పీరి యన్స్ దక్కేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా జిల్లా పరిధిలో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంచేందుకు ఏ.ఐ సహాయంతో నూతన బోధన పద్ధతులను ప్రవేశపెట్టిందని, మన పెద్దపల్లి జిల్లాలో 20 ప్రభుత్వ పాఠశా లలో ముందస్తుగా పైలెట్ ప్రాజెక్టు కింద ఏఐ విద్యాబోధనను ప్రారంభిస్తున్నామని అన్నారు. ఏఐ కోర్సు ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా ఉంటుం దని, విద్యార్థి సామర్థ్యాన్ని అంచనా వేస్తూ దానికి అనుగుణంగా బోధన జరిగేలా ఏ.ఐ. కోర్సులు రూపొందించడం జరిగిందని అన్నా రు. ప్రభుత్వ పాఠశాలలో 3 నుంచి 5వ తరగతి చదివే విద్యార్థులకు కనీస అభ్యాస సా మర్థ్యాలు పెంచేలా ఎఐను వినియోగించడం జరుగుతుందని అన్నారు.

పిల్లలు తెలుగు, ఆంగ్లం బాగా చదివి, రాసేలా, గణిత అంశాల్లో పట్టు సాధించేలా చూడడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. ప్రతి పాఠశాలలో ఇంటర్నెట్ సదుపాయంతో కంప్యూ



టర్లను ఏర్పాటు చేస్తారని, వెనుకబడిన విద్యా ర్థులను బ్యాచ్‌గా ఎంపిక చేసి, తెలుగు ఆంగ్లం గణితంలో ఏ.ఐ. ద్వారా తయారు చేసిన పాఠాల బోధిస్తారని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాఠ శాలల్లో ఏఐ పాఠాలు నేర్చుకుంటున్న చిన్నారు లతో ముచ్చటించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ఏఎంఓ డాక్టర్ పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌డిఎల్‌సి డైరెక్టర్ సురేష్ లాల్‌ను కలిసిన డివైఎస్ఓ అశోక్ కుమార్



**కేయూ, తెలంగాణ ముచ్చట్లు :**

కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య కేంద్రం డైరెక్టర్ గా నియమితులైన డాక్టర్ సురేష్ లాల్‌ను హనుమకొండ యువజన క్రీడాభివృద్ధి అధికారి గుగులోతు అశోక్ కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ ఎస్డిఎల్‌సి భవనంలో మంగళవారం హనుమకొండ డిఎస్ ఎ కోచులతో డీవైఎస్ఓ అశోక్ కుమార్ కలిసి అభినం దించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ స్వయంకృషితో అంచలంచలుగా ఎదు గుతూ ప్రతిష్టాత్మ కమైన కాకతీయ యూనివర్సిటీ ఎస్‌డిఎల్‌సి డైరెక్టర్ గా నియమితులవడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు నరేందర్, శ్రీమన్నారాయణ, రమేష్ నవీన్, అఫ్జల్, రాజు, జీవన్, ప్రభు దాస్, తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ సమస్యలపై దృష్టి సారించి అభివృద్ధి చేయాలి



**కూకట్‌పల్లి, తెలంగాణ ముచ్చట్లు :**

ఫతేనగర్ డివిజన్ పరిధిలో దీన్ దయాల్ నగర్ బస్తీ అసోసియే షన్స్ ఎన్నికలు జరిగినవి. వాటిలో అధ్యక్షుడిగా విజయభా స్కర్ రెడ్డి, ప్రధాన కార్య దర్శిగా హరిప్రసాద్, స్థానిక ప్రజలు అధిక మెజారిటీతో గెలిపించడం జరిగి నది. వారు కుకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ను కలిసి ఆశీర్వచనాలు తీసుకోవడం జరిగినది. ఈ సంద ర్భంగా వారితో బండి రమేష్ మాట్లాడుతూ బస్తి సమస్యల అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టి దీన్ దయాల్ నగర్ ను మంచిగా తీర్చిదిద్దాలని బస్తి వారి అందరితో సమై క్యంగా కలిసి ఉండాలని బండి రమేష్, సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గోవింద్ ,శివా చౌదరి, రమణ, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ పరిధిలో లా కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

**ఉస్మానియా యూనివర్సిటీ, తెలంగాణముచ్చట్లు :**

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని లా కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మూడేండ్ల ఎల్ఎల్‌బీ, ఆనర్స్, ఐదేండ్ల బీఏ ఎల్ఎల్‌బీ, ఐదేళ్ల బీకాం ఎల్ఎల్‌బీ, ఐదేళ్ల బీబీఏ ఎల్ఎల్‌బీ కోర్సుల మూడో సెమిస్టర్ రెగ్యులర్, ఎల్ఎల్ఎం మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈ నెల 27వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

## అసంఘటిత కార్మికుల పెన్షన్ పెంచాలి

**పెద్దపల్లి- తెలంగాణ ముచ్చట్లు :**

అసంఘటిత కార్మికుల పెన్షన్ పెంచాలని మజ్దూర్ సంఘ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్య ంలో అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో ఫిబ్రవరి 9వ తేదీ నుండి 12వ తేదీ వరకు జరిగిన 158 వ అఖిల భారతీయ కార్యవర్గ సమావేశంలో భారత ప్రభుత్వం సమర్పించిన ఆదాయ బడ్జెట్ పన్నును బిఎంఎస్ సమర్పిం చింది. ఈ బడ్జెట్లో ఆదాయ పన్ను పరిమితిని పెంచడం ద్వారా ఉద్యోగులకు ఉపశమనం లభించింది. కానీ జనవ రిలో జరిగిన ప్రీ బడ్జెట్ సమావేశంలో ఆర్థిక మంత్రి కి భారతీయ మజ్దూర్ సంఘ్ పలు సూచనలు చేసినప్పటికీ ఆచించినంత విధంగా పూర్తిగా అమలు చేయలేకపోయా రని అన్నారు .ప్రస్తుత బడ్జెట్లో 75 లక్షల మందికి పైగా ఎంప్లాయ్ ప్రావిడెంట్ ఫండ్ 95కు ఎలాంటి ఉపశ మనం లభించలేదు. ఈ సాంకేతిక యుగంలో వెయ్యి రూపాయలతో జీవించడం కష్టతరమైతున్నందున పెన్షన ర్లు తీవ్ర నిరాశలో ఉన్నారని వర్కింగ్ కమిటీ భావిస్తున్నది. అంగన్వాడి ,ఆశ, మధ్యాహ్న భోజన వర్కర్లు వ్యవసాయ కార్మికులు మైనింగ్ కార్మికులు అసంఘటిత కార్మికులు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నారు. ఈ క్రమంలో భారతీయ మజ్దూర్ సంఘ్ పలు డిమాండ్లు చేసింది

**భారతీయ మజ్దూర్ సంఘు చేసిన డిమాండ్**

ఎంప్లాయ్మెంట్ ప్రావిడెంట్ ఫండ్ 95 యొక్క కనీస వెయ్యి రూపాయల పెన్షన్ నుండి 5000 పెన్షన్ వరకు వెంటనే



పెంచాలి మరియు చివరి నెల జీవితంలో 50% డి ఎ పెంచాలి. ఈపీఎఫ్ జీత పరిమితిని 15వేల నుండి 30 వేలకు పెంచాలి. ఈఎస్ఐ జీతం పరిమితిని 21,000 నుండి 42,000కు పెంచాలి. ప్రభుత్వ ఆస్తుల విక్రయా లపై తక్షణమే నిషేధం విధించాలి. భీమా ఆర్థిక రంగంలో 100% విదేశీ పెట్టుబడులను నిషేధించాలి. స్కీం వర్కర్లకు ప్రభుత్వ.ఉద్యోగులతో సమానంగా జీతం, సామాజిక భద్రత కల్పించాలి. అసంఘటిత కార్మిక రంగా నికి బోర్డులను ఏర్పాటు చేసి వాటికి తగిన నిధులను కేటాయించాలి. ఈ పలు అంశాలపై మంగళ వారం అదనపు కలెక్టర్ వేణుకు వినతి పత్రం సమర్పిం చారు. ఈ వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా అధ్యక్షులు బూర్ల లక్ష్మీనారాయణ రాష్ట్ర కార్యదర్శి కంది శ్రీనివాస్ గౌడ్ సింగరేణికాలరీస్ కార్మిక సంఘ్ సెంట్రల్ సెక్రటరీ మాదాసి రవీందర్ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ప్రధాన కార్యదర్శి వై. సారంగపాణిలు పాల్గొన్నారు.

## రాజీవ్ యువవికాసంతో యువతకు ఉపాధి అవకాశాలు

*-చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్*

**చిట్యాల,తెలంగాణ ముచ్చట్లు :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం..ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అసెంబ్లీలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టినందుకు అలాగే ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు చెందిన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కార్పొరేషన్‌ల ద్వారా 6 వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించి..రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు అందిస్తున్న సందర్భంగా చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాడు భారత్ జోడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్ లను 42 శాతం పెంచుతామని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదింపజేసినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలు ప్రవేశ పెట్టడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అనేక నూతన సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావులకు, రాష్ట్ర మంత్రివర్గానికి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు ఈ సందర్భంగా బండి సుదర్శన్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాపాలన కాదు..రాష్ట్ర ప్రజలను దోచే పరిపాలన

**పెద్దపల్లి- తెలంగాణ ముచ్చట్లు :**

రాష్ట్రంలో ప్రజలను దోచే పరిపాలన కొనసాగుతోందని, గోదావరి గోస మహాపాదయాత్రతో పాలక కాంగ్రెసు ప్రభుత్వంలో వణుకు ప్రారంభమయ్యిందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ స్పష్టం చేశారు. మహా పాదయాత్ర రెండవరోజు సందర్భంగా మంగళవారం బందంపల్లి స్వరూప గార్డెను నుండి కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అమలు సాధ్యంకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఉత్తర తెలంగాణ సాగునీటి వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టి రైతులను అరిగోస పెడుతోందని ఆరోపించారు. మహా పాదయాత్ర అన్నదాతల కష్టాలను, కన్నీళ్లను ప్రజలకు వివరించుకుం టూ ముందుకు సాగుతుందని చందర్ అతెలిపారు. ఎండిపోయి నెర్రెలు వారిన గోదావరి నదితో రైతన్నల కన్నీళ్లు, కష్టాలను చూసి చలించిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి రైతుల కన్నీళ్లను తుడిచారని గుర్తు చేశారు. అయితే కేసీఆర్‌పై అక్కసుతో కాళేశ్వరం ప్రాజెక్టుపై అపవాదులు వేస్తూ, ప్రపంచం ముందు దోషిగా నిలబెట్టాలని చూసే ప్రయత్నాలు వికటించాయని మండిపడ్డారు. కాళేశ్వరమంటే మూడు బరాజ్‌లు, 15 రిజర్వాయర్లు, 19సబ్ స్టేషన్లు, 21పంపు హౌజులు, 200 కిలోమీటర్ల సొరంగాలు, 1,530 కిలోమీటర్ల గ్రావిటీ కెనాళ్లు, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెంట్స్, 141 టీఎంసీల కెపాసిటీ గల 530 మీటర్ల ఎత్తుకు ఎత్తిపోయడం, 240 టీఎంసీల ఉపయోగంతో కాళేశ్వరం ప్రాజెక్టును గొప్పగా నిర్మించారని చందర్ వివరించారు. కాళేశ్వరం ఎండబెట్టడం వల్లే తెలంగాణలో రైతులు పంట పొలాలు ఎండుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంతరెడ్డికి పాలన చేతకాక తమ పార్టీపై విమర్శలు చేస్తున్నారని చందర్ అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ పై ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారని, ప్రజల చేతిలో కాంగ్రెస్ ఓటమి ఖాయమ



న్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలు, ఎడారిగా మారిన విధానాన్ని ప్రజలకు వివరించే విధంగా 180 కిలోమీటర్ల యాత్ర సాగుతుందన్నారు. గోదావరి నుండి ఎర్రబెల్లి వరకు ఈనెల 22వరకు కొనసాగే పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, నాయకులు గంట రాములు, రఘువీర్ సింగ్, బొడ్డు రవీందర్, పెంట రాజేష్, దాసరి ఉష, బొడ్డుపల్లి శ్రీనివాస్, శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనెటి సంపత్, నాయకులు తానిపర్తి మోహన్ రావు, సలేంద్ర రాములు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పూదరి చంద్రశేఖర్, లైసెట్టి బిక్షపతి, ఖదీర్ ఖాన్, కనుకుర్తి కార్తీక్ నాయకులు కొంతం సురేష్, వైద శ్రీనివాస్, పల్లె మధు, బొంకూరి అఖిల్, ముత్యం లక్ష్మణ్ గౌడ్ నాయకులు పందిళ్ళ లక్ష్మణ్, ఫహీమ్, వాహిద్, గాజుల అరుణ్, బాలసాని నరేష్ గౌడ్, ప్రేమ్ కుమార్, ఆకుల శ్రీనివాస్, వేణుగోపాలరావు, లవన్ కుమార్, తీగల సదయ్య, పాక్స్ డైరెక్టర్లు మెట్టు సమ్మయ్య కూడా గౌడ్, మేకల కుమార్ యాదవ్, సలేంద్ర శ్రీనివాస్, రమేష్ లు నాయకులు బొంకూరి మధు, మహబూబ్, గుర్రం అనిల్ కుమార్, అఫ్జల్ బాబా, కుక్క మనోజ్, సంతోష్, సల్లులతో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలకు కుట్ర పన్నుతున్న కేటీఆర్



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి జీర్ణించుకోలేని కేటీఆర్ బ్లాక్ మెయిలింగ్ వ్యాఖ్యలు చేస్తూ కుట్రలకు తెర లేపుతున్నాడని అలాంటి వ్యాఖ్యలను టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. అధికారం కోల్పోయిన కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని దుయ్యబట్టారు మాజీమంత్రి కేటీఆర్ అధికారమదంతో జన్వాడ ఫాం హౌజ్‌లో నడిపించిన అక్రమ వ్యవహా రాలన్ని త్వరలోనే ప్రజల ముందు బయటపెడతామని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ హెచ్చరించారు. కేటీఆర్ శని,ఆదివారాల్లో ఫాం హౌజ్‌లో విచ్చలవిడిగా సాగించిన లీలలు,ప్రైవేట్ జెట్ విమానాల్లో చేసిన విహార యాత్రల వివరాలన్ని త్వరలోనే వెల్లడిస్తామన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్య మంత్రిగా రేవంత్ రెడ్డి మంచి పేరు తెచ్చుకోవడాన్ని జీర్ణించుకోలేని కేటీఆర్ బ్లాక్ మెయిలింగ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. అధికారం కోల్పోయిన కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని దుయ్యబట్టారు. అధికారంలో ఉన్నపుడు కేటీఆర్ చేసిన అవినీతి వ్యవహారాలతో విసిగిపోయిన ప్రజలు బీఆర్ఎస్ ను శంకరగిరిమాన్యాలు పట్టించారని, అయినా ఇంకా బుద్ధి తెచ్చుకోవడం లేదన్నారు. కేంద్రంలో బీజేపీ కూడా కాంగ్రెస్ పై తప్పుడు ప్రచారం చేస్తూ కాలం వెల్లదీస్తున్నదనీ అదేవిధంగా తెలంగాణలో కూడా కేటీఆర్ ఒక వాట్సప్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకొని నిత్యం అసత్యాలను వల్లెవేస్తున్నాడని బండి సుధాకర్ విమర్శిం చారు. కేటీఆర్ చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి తప్పుడు ప్రచారాలతో రాజకీయాలు చేస్తున్నాడని,కేటీఆర్ కు త్వరలోనే గుణపాఠం తప్పదని బండి సుధాకర్ గౌడ్ హెచ్చరించారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ బుద్ధి తెచ్చుకొని,ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్షమాపణలు చెప్పాలని బండి సుధాకర్ గౌడ్ డిమాండ్ చేశారు.


## విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు పంపిణి

**రాయపర్తి, తెలంగాణ ముచ్చట్లు :**

పల్లె.రాజేందర్-స్రవంతి పేళ్ళి రోజు సందర్భంగా రాయపర్తి మండలం ఊకల్లు గ్రామంలో మంగళవారం పదవ తరగతి పరిక్షలు రాయబోతున్న విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో జరుపుకున్న ఫేరివేలు డే రోజే మా దంపతుల పేళ్ళిరోజు కావడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకోని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు పేరు తీసుకురావాలని అన్నారు. పరీక్షల సమయంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రతి నిమిషం కీలకమైందన్నారు. తాను చదువుకునే రోజుల్లో సబ్జెక్టు లు బోధించే ఉపాధ్యాయులు లేక ఇబ్బంది పడేవాళ్ళమని గుర్తుచేశారు. ప్రస్థుత రోజుల్లో అన్ని సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులు ఉండటం మీ అదృష్టంగా భావించి కష్టపడి చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయులు గ్రామస్థులు కత్తి .వెంకన్న,లింగబత్తుల.శ్రీను, నర్సింహుల.రమేష్, తదితరులు పాల్గొన్నారు

# రాబోయే 10 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణతో ఉపాధి హామీ పనులు అమలు

-మండలంలో కనీసం 5 ఫామ్ పాండ్లు, 15 రేయిన్ హార్వెస్టింగ్ పిట్ లను నిర్మించాలి
-గ్రామాలలో సామాజిక ఇంకుడు గుంతలు, డ్రెయిన్ నిర్మాణానికి చర్యలు
-ఉపాధి హామీ పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్
-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
రాబోయే 10 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణతో ఉపాధి హామీ పనులను జిల్లాలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఉపాధి హామీ పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద కేటాయించిన పనుల లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని అటవీ ప్రాంతాలలో ట్రెంచ్, ఫీల్డ్ చానల్స్, చెరువు కాల్వల పూడిక తీత, మొదలగు పనులను రాబోయే 10 రోజులలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఉపాధి హామీ క్రింద చేపట్టాలని, వీటి ద్వారా మన లక్ష్యాలను పూర్తి చేసుకోవాలని అన్నారు. అటవీ భూములకు బౌండరీ ట్రెంచ్ లు ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి హామీ కూలీలకు పని దొరకడంతో పాటు అటవీ భూముల సంరక్షణ, వివాదాలను తగ్గించేందుకు ఉపయోగపడుతుందని, అటవీ ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో ట్రెంచింగ్ చేసేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అన్నారు. రైతులను భాగస్వామ్యం చేస్తూ వారికి అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని అన్నారు. అటవీ ప్రాంతంలో వాటర్ అబ్జర్వింగ్ మొక్కల పెంపకం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు. వ్యవసాయ శాఖ క్రింద కొత్త పంట కాలువలు, ఫామ్ పాండ్ల ను గుర్తించి ప్రతిపాదనలు అందిస్తే వెంటనే మంజూరు చేసి 24 గంటలలో పనులు ప్రారంభించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. భూగర్భ జలాలు తగ్గిపోతున్న ఖమ్మం రూరల్, కూసుమంచి, నేలకొండపల్లి తిరుమలాయపాలెం, వైరా, ఏన్కూర్, సింగరేణి మండలాలలో 15 చొప్పున రేయిన్ హార్వెస్టింగ్ పిట్ లను ఏర్పాటు చేయాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులతో సంప్రదించి ఆసక్తి గల వారి పొలాల్లో ఫామ్ పాండ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని, మండలానికి కనీసం 5 ఫామ్ పాండ్లు ఏర్పాటు కావాలని అన్నారు. జిల్లాలో హార్టికల్చర్ క్రింద పంటలను పెంచేందుకు కూడా ఉపాధి హామీ పథకం వినియోగించుకోవాలని అన్నారు. ఆయిల్ పామ్ క్రింద ట్రెంచింగ్ ఏర్పాటు మంజూరు చేసిన పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నీటిపారుదల శాఖ క్రింద ఫీల్డ్ చానల్స్, నీటి కాల్వలను శుభ్రం చేయాలని అన్నారు. ప్రతి మండలంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన 20 స్థలాలు, హార్టికల్చర్ పరిధిలో 20 స్థలాలు , వ్యవసాయ శాఖ తరపున రెయిన్ హార్వెస్టింగ్ పిట్లను నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. మనం నేడు చేపట్టే కార్యాచరణ ద్వారా భవిష్యత్తులో భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లాలో నిధులు అందుబాటులో ఉన్న గ్రామ పంచాయతీలలో అవసరమైన సామాజిక ఇంకుడు గుంతలు, డ్రెయిన్ నిర్మాణ పనులను గుర్తించాలని, వీటిని వెంటనే మంజూరు చేసి మూడు రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కనీసం 40 గ్రామాలలో ఈ పనులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలంలో అత్యధికంగా డెంగ్యూ కేసులు గతంలో నమోదయ్యాయని, రాబోయే కాలంలో ఇవి పునరావృతం కాకుండా ఎక్కడ నీటి నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డిఓ సన్యాసయ్య, వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పంచాయతీ రాజ్ ఈఈ వెంకట్ రెడ్డి, డిఎల్పీఓ రాంబాబు, ఎంపీడీఓలు, అటవీ, అధికారులు, పాల్గొన్నారు.





## కానిస్టేబుల్‌పై దాడి చేసిన అంతరాష్ట్ర దొంగ అరెస్టు

- భారీగా నగదు స్వాధీనం
- రిమాండ్‌కు తరలించనున్న పోలీసులు
- పోలీసులను అభినందించిన సిపి సునీల్ దత్

**సత్తుపల్లి,తెలంగాణ ముచ్చట్లు :**
ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణ శివారు వేంసూరు రోడ్డు లో గల మెట్టాంజనేయ స్వామి కోవెల సమీపంలో బస్ స్టాండ్ ప్రాంతం నుండి చోరీ చేసి పరారు అవుతున్న అంతరాష్ట్ర దొంగను కానిస్టేబుల్ నరేష్ ఛేదించి పట్టుకున్న సమయంలో నరేష్ ను దొంగ కత్తితో పొడిచిన సంగతి విదితమే. అట్టి అంతరాష్ట్ర దొంగను సత్తుపల్లి పోలీసులు పట్టుకొని అరెస్టు చేశారు. అట్టి దొంగ నుండి భారీగా నగదు,బంగారు ఆభరణాలు,బైక్ స్వాధీనం చేసుకున్నారు. టెక్నాలిజి ను వాడుకుంటూ గూగుల్ ద్వారా ట్రేస్ చేస్తూ దొంగ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఖమ్మం పోలీసు సి.పి.సునీల్ దత్ మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన మీడియా సమావేశంలో మీడియాకు తెలిపారు. ఎస్ఐ కవిత,ఇతర కానిస్టేబుల్ లు,మరో ఇద్దరు యువకులు అట్టి దొంగను పట్టుకునే దానిలో భాగస్వామ్యం వహించారని తెలిపారు. ప్రాణాలకు తెగించి అంతరాష్ట్ర దొంగను పట్టుకున్న పోలీస్ ఉద్యోగులను సి.పి.అభినందించి చిరు కానుకలు బహుకరించారు. సహకారం అందించిన యువకులను సునీల్ దత్ అప్యాయంగా పలకరించి చిరుకానుకలు ఇచ్చి దేశ సేవకు పాటు పడాలని సూచించారు. అట్టి దొంగను కోర్టుకు రిమాండ్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో ఏసిపి రఘు,సిఐ కిరణ్ కుమార్ తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## జీవిత బీమాపై 18 శాతం జీఎస్టీ తగ్గింపునకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేంటి..?

- తద్వారా రాష్టాలకు ప్రయోజనాలు చేకూర్చేందుకు సహకరిస్తుందా..?
- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఆరోగ్య బీమాపై 18 శాతం జీఎస్టీ భారం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? అని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో మంగళవారం ప్రశ్నించారు. తద్వారా రాష్ట్రాలకు ప్రయోజనాలు చేకూర్చేందుకు ఎలాంటి విధానాలు అవలంబిస్తారని వివరాలు కోరారు. దీనికి కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానమిచ్చారు. బీమా విధానాల అమలుపై కేంద్ర ప్రభుత్వ పూర్తిస్థాయి నియంత్రణ ఉందని అన్నారు. జీఎస్టీ రేటు తగ్గిస్తే పాలసీదారులకు ప్రయోజనం చేకూరుతుందని.. పోటీ మార్కెట్లో భావిస్తున్నారని తెలిపారు.

1.అన్ని సేవలు, వస్తువులపై జీఎస్టీ రేట్ల మినహాయింపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సభ్యులతో కూడిన రాజ్యాంగ సంస్థ అయిన జీఎస్టీ కౌన్సిల్ నిర్దేశిస్తుందని అన్నారు.

2. 2024 సెప్టెంబర్‌లో ఢిల్లీలో జరిగిన జీఎస్టీ 54వ కౌన్సిల్ సమావేశం సూచన మేరకు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ (జీఓ ఎం) ఏర్పాటు కాగా..2024 డిసెంబర్ లో జై సల్మేర్ లో జరిగిన 55వ సమావేశంలో.. మంత్రుల బృందం సిఫార్సులను ఖరారు చేయడానికి కౌన్సిల్ సమయం కోరింది.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

- అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి
- ఓటరు జాబితా సవరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఓటర్ జాబితా సవరణపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ జాబితా సవరణ పకడ్బందీగా జరగాలని, ప్రజాస్వామ్య విలువలు నెలకొల్పేందుకు ఓటర్ జాబితా చాలా కీలకమని, సరైన ఓటర్ జాబితాతో ఎన్నికలు నిర్వహిస్తే ప్రజాస్వామ్యం నిలబడుతుందని అన్నారు. ఓటర్ జాబితా, పారదర్శకమైన పోలింగ్ సిబ్బంది, ఈవిఎం యంత్రాలు, బ్యాలెట్ పేపర్లు ఎన్నికల వ్యవస్థకు కీలకమని అదనపు కలెక్టర్ అన్నారు. ఎన్నికల సమయంలో కాకుండా ఓటర్ జాబితా సవరణపై రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎప్పటి కప్పుడు సమీక్ష చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఓటర్ జాబితా నుంచి పేర్లు తొలగించే సమయంలో తప్పనిసరిగా నిర్దేశిత మార్గదర్శకాలు పాటించాలని అన్నారు. జిల్లాలో ఫారం 6 క్రింద 4వేల 734 దరఖాస్తులు రాగా, 3వేల 267నూతన ఓటర్లను నమోదు చేశామని, 943 దరఖాస్తులు తిరస్కరించామని, 550 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఫారం 7 క్రింద 3వేల 352 దరఖాస్తులు రాగా, 2450 పరిష్కరించామని, 411 దరఖాస్తులు తిరస్కరించామని, 491 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఫారం 8 క్రింద 11 వేల 820 దరఖాస్తులు రాగా, 9వేల 573 పరిష్కరించామని, 1320 దరఖాస్తులు తిరస్కరించామని, 927 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ఉన్న 1459 పోలింగ్ కేంద్రాలకుగాను ఈవిఎం గోడౌన్‌లో 5వేల 824 బ్యాలెట్ యూనిట్లు, 2వేల 202 కంట్రోల్ యూనిట్‌లు, 2వేల 218 వివి ప్యాట్‌లు అందుబాటులో ఉన్నాయని అదనపు కలెక్టర్ రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన ఇద్దరు అభ్యర్థులు వ్యయ వివరాలు నమోదు చేయలేదని అదనపు కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని కోరారు. ఓటర్ జాబితా సవరణపై ఎటువంటి సందేహాలు, ఫిర్యాదులు, సూచనలు ఉన్న తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో బి.ఎస్.పి. పార్టీ ప్రతినిధి సి.హెచ్. నాగేశ్వర్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధి జి. విద్యా సాగర్, సీపీఐ (ఎం) పార్టీ ప్రతినిధి ఎన్. నాగేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి లింగా బోయిన సతీష్, టిడిపి పార్టీ ప్రతినిధి పి.టి.ఆర్. కృష్ణ ప్రసాద్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పశు సంవర్ధక శాఖలో లేబొరేటరీ సౌకర్యాల పరిస్థితేంటి..?

- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ గుర్తించిన వాటిపై చర్యలు చేపట్టారా..?
- మొబైల్ వెటర్నరీ యూనిట్ల వివరాలేంటి..?
- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**



దేశవ్యాప్తంగా పశుసంవర్ధక శాఖలో రోగ నిర్ధారణకు మెరుగైన లేబొరేటరీ సౌకర్యాలు ఉన్నాయా..? అని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మంగళవారం లోక్ సభలో ప్రశ్నించారు. గతంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ గుర్తించిన లోటుపాట్లపై బ్లాక్ లేదా జిల్లా స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారని అడిగారు. దీనికి కేంద్ర పశుసంవర్ధక, పంచాయతీరాజ్ శాఖల సహాయ మంత్రి ఎస్‌పీ. సింగ్ బఘోల్ లిఖిత పూర్వక సమాధానమిచ్చారు.

1. పశుసంవర్ధక, పాడి పరిశ్రమలో ప్రయోగశాలలు వివిధ రాష్ట్రాల్లో ఉన్నాయన్నారు. రాష్ట్రాలలో డయాగ్నస్టిక్ సెంటర్లు కలవని తెలిపారు.

2.రాష్ట్ర కార్యాచరణ ప్రణాళిక ప్రకారం లైవ్ స్టాక్‌హెల్త్ అండ్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం(ఎల్ హెచ్ డీ సీపీ) వెటర్నరీ లాబొరేటరీల స్థాపన, బలోపేతం కోసం మద్దతిస్తున్నట్లు తెలిపారు.

3.రైతుల ఇంటి వద్దే జీవాలకు రోగనిర్ధారణ, చికిత్స అందించేందుకు మొబైల్ వెటర్నరీ యూనిట్లు (ఎంవీయూఎస్) దేశ వ్యాప్తంగా 4,016 పనిచేస్తున్నాయని అన్నారు.

4.ఇక తెలంగాణకు సంబంధించి వెటర్నరీ హాస్పిటళ్లు, డిస్పెన్సరీలు, ప్రథమ చికిత్స, మొబైల్ డిస్పెన్సర్లకు సంబంధించి మొత్తం 2,117 ఉన్నట్లు వివరించారు.

## యాదగిరీశుడిని దర్శించుకున్న మిస్ యూనివర్స్

**యాదగిరిగుట్ట, తెలంగాణముచ్చట్లు :**
మిస్ యూనివర్స్ విక్టోరియా క్జేర్ థీల్విగ్ యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారిని మంగళవారం దర్శించుకున్నారు. ఆమెను ఆలయ అధికారులు సాదరంగా స్వాగతించారు. పూజారులు ఆశీర్వచనం అందించారు. ఆలయ కార్యనిర్వాహక అధికారి భాస్కర్ రావు ఆమె సందర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. దర్శనం తర్వాత విక్టోరియా క్జేర్ థీల్విగ్‌కు స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. సందర్శన సమయంలో ఆమె ఆలయ ప్రాముఖ్యత, సంప్రదాయాలు, చారిత్రక నేపథ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆలయ ప్రాముఖ్యత గురించి భాస్కర్ రావు ఆమెకు వివరించారు. విక్టోరియా క్జేర్ థీల్విగ్ కూడా అఖండ దీపారాధనలో పాల్గొన్నారు. సందర్శకుల పుస్తకంలో తన భావాలను వ్యక్తపరుస్తూ, ఈ అనుభవాన్ని “వర్ణించలేనిది” ఆమె అభివర్ణించారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు




-పాలాభిషేకం కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
మన దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు దాటినప్పటికీ ఏ ప్రభుత్వము బీసీల గురించి పట్టించుకోలేదని, దేశ చరిత్రలో ఎక్కడ ఎప్పుడు లేని విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి చట్టబద్ధత కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ హర్షం ప్రకటిం చారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సోమవారం నాడు అసెంబ్లీలో జరిగిన బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదింపజేసిన రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు, బీసీ సంఘాల నాయకుల సమక్షంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ దాదాపు మూడు నెలల క్రింద టరాష్ట్ర వ్యాప్తంగా కులగణన కార్యక్రమం చేపట్టి, మేనిపెస్టిలో ప్రకటించినట్లుగా 56.36శాతం ఉన్న బీసీలకు విద్య ఉద్యోగాలలో, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ ప్రకటించి పూర్తిస్థాయిలో అమోధించి, ప్రతిపక్ష పార్టీలను అన్నింటినీ ఏకతాటిపైకి తెచ్చి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న రేవంత్ రెడ్డికి బీసీలు రుణపడి ఉంటారని, ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి పరచే ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు. ఇదేవిధంగా పార్లమెంటులో ప్రతిపక్షాలు చిత్తశుద్ధితో బీసీ బిల్లును ఆమోదించేటట్లుగా కృషి చేయాలని పలికారు. ఈ కార్యక్రమంలో మేకపోతుల మహేష్ శీలం పుల్లయ్య, బత్తుల వీరబాబు, రాయల నాగ శంకర్ తురకబిక్షం, చల్ల వీరన్న, బండి ఉపేందర్ బండి వీరన్న, బొమ్మ గాని వెంకన్న మామిళ్ల నరసయ్య మేకల మహేష్ బాబు, మంజుల రామకృష్ణ దేరంగుల తిరపయ్య చింతల వెంకయ్య, మరియు తదితర బీసీ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం బాధ్యత ప్రభుత్వానిదే

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ చట్టం తీసుకువచ్చామని.. ఇంతటితో మా పనైపోయిందని అనుకోవద్దని.. పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందే వరకు బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. తమిళనాడు తరహా అన్ని రంగాల్లో 42శాతం రిజర్వేషన్ కల్పించి, ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలన్నారు. ప్రతిపక్ష హోదాలో ఉన్న రాహుల్ గాంధీ బీసీ అంశాలపై ఎక్కడికి వెళ్లినా మాట్లాడుతున్నారని, బీసీల సంక్షేమంపై తమకే చిత్తశుద్ధి ఉందని బీజేపీ చెబుతుందన్నారు. బీసీని ముఖ్యమంత్రి చేస్తామని, బీసీలకు రాజ్యాధికారం ఇస్తామని మాట్లాడుతున్నాయన్నారు. ఈ రెండు పార్టీలకు కూడా బీసీలపై చిత్తశుద్ధి నిరూపించుకునే సమయం ఆసన్నమైంది.. ఎలాంటి చిక్కులు రాకుండా తమిళనాడు తరహా అన్ని రంగాల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించే విధంగా బిల్లుకు ఆమోదం తెలిపెందుకు రెండు పార్టీలు ప్రయత్నించాలన్నారు. బిల్లుకు సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో కొన్ని అంశాలున్నాయని.. బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయని.. ఇచ్చిన మాట ప్రకారం జ్యోతిబాపూలే పేరుతో బీసీ సబ్ ప్లాన్ అమలు కోసం ఏడాదికి రూ.20వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏడాది గడిచిపోయింది ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఏడాదికి రూ.20వేల కోట్లు విడుదల చేయాలన్నారు. 42 శాతం విద్య, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీకి అనుకూలంగా ఎంబీసీ మంత్రిత్వ శాఖను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నో ఏండ్లుగా దగా పడ్డ ప్రజలకు.. అవమానాలకు.. ఆర్థికంగా ఇబ్బంది పడిన ప్రజలు బీసీ రిజర్వేషన్లతో జీవితాలు బాగుపడుతాయని ఆశగా ఎదురు చూస్తున్నారన్నారు. చట్టసభల్లో కూడా రిజర్వేషన్ కల్పించాలని గతంలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపిన విషయాన్ని గుర్తు చేశారు. బీసీ బిల్లుపై చర్చ సమయంలో ఈ విషయంపై మాట్లాడాలని.. అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలంటే.. అసమానతలు లేని సమాజం నిర్మాణం జరగాలన్న చట్టసభల్లో రిజర్వేషన్లు అమలు అయితేనే సాధ్యమని అన్నారు. 42శాతం రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లిపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# పవన్ డిఫెన్స్‌లో పడిపోయారా..?

**విజయవాడ,తెలంగాణ ముచ్చట్లు**

జనసేన అధినేత పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం తాను అనుకున్నది సాధించలేకపోతున్నారు. లక్ష్యం కూడా ఎంత దూరంలో ఉందో తెలియదు. ముఖ్యమంత్రిగా పవన్ కల్యాణ్‌ను చూడాలని కాపు సామాజికవర్గం, పవన్ అభిమానులు బలంగా కోరుకున్నారు. కానీ పవన్ కల్యాణ్‌లో అటువంటి ఆలోచన లేకపోవడంపై వారిలోనే చర్చ జరుగుతుంది. తాము అనుకున్నది వేరని, ప్రతి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రులు, మంత్రులు కాపు సామాజికవర్గానికి చెందిన వారుంటారని, ఇక పవన్ కల్యాణ్‌కు మద్దతిచ్చినందుకు ప్రత్యేకంగా సాధించింది ఏముందన్న ప్రశ్న ఆ సామాజికవర్గం నుంచి ఈ మధ్య కాలంలో బలంగా వినిపిస్తుంది. వైసీపీ విమర్శలు చేస్తూ కాలం గడిపేసే రోజులు పోయాయి. ఎందుకంటే జగన్ ఇప్పుడు అధికారంలో లేరు. అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీల అమలుపై కూడా పవన్ కల్యాణ్ ప్రశ్నించకపోవడంతో పాటు టీడీపీకి బలమైన మద్దతుదారుగా మారడాన్ని కూడా జనసేన కార్యకర్తల నుంచి సామాజికవర్గం నేతలు, అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. తాము ఊహించింది ఒకటి.. జరుగుతున్నదొకటిలా తయారయిం దన్న నిరాశ నిస్పృహలు వారిలో కనిపిస్తున్నా యి. అయితే తాము ఏ మాత్రం దాచుకోకుండా తమ అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా కుండబద్దలు కొట్టేస్తున్నారు. పదేళ్ల పాటు చంద్రబాబు ముఖ్యమంత్రిగానే కొనసా గుతారని చేసిన పవన్ కల్యాణ్ వ్యాఖ్యల దగ్గర నుంచి ఇటువంటి పరిస్థితి తలెత్తింది.ఇక కాపు, బలిజ సంక్షేమ సేన నేత హరిరామ జోగయ్య కూడా పవన్ కల్యాణ్‌ను నేరుగా తప్పుపడుతూ బహిరంగ లేఖను రాస్తున్నారు. ఇది కొంత పవన్‌తో పాటు జనసేనకు కూడా ఇబ్బంది కరంగా మారింది. రాజధాని నిర్మాణం కోసం వేల కోట్ల రూపాయల నిధులను వెచ్చిస్తున్న ప్రభుత్వం తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల అభివృద్ధిపై పవన్ కల్యాణ్ పెదవి విప్పకపోవ డంపై జనసేన అధినేత ఇబ్బందికరమైన పరిస్థి తులు నెలకొన్నాయి.



రాజధాని నిర్మాణం అనేది దశల వారీగా జరగాలని, అంతే తప్ప నిధులన్నీ అక్కడ వెచ్చించి మిగిలిన ప్రాంతాలకు, సంక్షేమ పథకాలను అందించకుండా ప్రజలను మోసం చేయడం కాదా? అని కాపు నేతలే ప్రశ్నిస్తున్నారు.వరసగా అగ్రనేతలు తప్పని కష్టా లు ఇరకాటంలో పెట్టేదే... ఇది కొంత పవన్ కల్యాణ్‌ను ఇరకాటంలో పెట్టేదే. ఎందుకంటే పవన్ కల్యాణ్‌పై ఎన్నికలకు ముందు వరకూ ఎన్నో హోప్స్ ఉన్నాయి. 2014 నుంచి ఆయన ప్రసంగాలు, ఆవేశపూరిత పంచ్‌లు విని ఊగిపోయిన వారు నేడు జరుగుతున్న తీరు చూసి ఉసూరుమంటున్నారు. ఈ విషయం సోషల్ మీడియాలోనే అర్థమవుతుంది. ఎఫెన్స్‌లో ఉంటేనే పవన్ కల్యాణ్ ఇమేజ్ పెరుగుతుంది తప్పించి, డిఫెన్స్‌లో ఉంటే ఖచ్చితంగా డ్యామేజీ అవ్వకతప్పదని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. మొత్తం మీద పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత వేరే లెవెల్లో ఉంటుందని అంచనా వేసిన వారికి నేడు ఆయన నుంచి వస్తున్న స్పందన చూసి డల్ అయినట్లే కనిపిస్తుంది.

# గుంటూరు వైసీపీలో ప్రత్యేక కుంపట్లు..?

**గుంటూరు,తెలంగాణ ముచ్చట్లు :**

కావటి తప్పుకోవడంతో మిగిలిన వైసీపీ లీడర్లలో అయోమయంగుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా కావటి మనోహర్ నాయుడు రాజీనామా చేశారు.. కలెక్టర్‌కి తన రిజైన్ లెటర్ పంపించారు మనోహర్ నాయుడు. ప్రస్తుతం కావటి రాజీనామా వ్యవహారం గుంటూరు రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కావటి కార్పొరేషన్‌లో తనకు తీవ్ర అవమానం ఎదురవుతోందని.. వాపోయారు. ఈ అవమానాలు, నిందలు, పరాభవాలను ఎదుర్కొనే ఆత్మస్థైర్యం తనకు లేదని అన్నారు. తాను ఎదుర్కొన్న అవమానాలు, పరాభవాలు గతంలో ఏ మేయర్ గానీ, ఏ ఛైర్మన్ గానీ చూసి ఉండరని చెప్పుకొచ్చారు. ఫ్యూచర్‌లో ఇలాంటి పరిస్థితి మరెవరికీ రాకూడదని తాను కోరుకుంటున్నట్టు చెప్పారు కావటి. పార్టీ మార్పు పైనా క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోన్న పరిస్థితుల్లో తాను జగన్ తోనే ఉన్నట్టుగా చెప్పుకొచ్చారు.ఇవన్నీ ఇలా ఉంటే.. కావటి ఈ నిర్ణయం తీస్కోవడం వెనక అసలు సమస్యేంటని చూస్తే.. 2021లో జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ పార్టీ నుంచి కావటి మనోహర్ నాయుడు మేయర్‌గా ఎన్నికైన సంగతీ తెలిసిందే. ఇంకో ఏడాది పాటు పదవిలో కొనసాగాల్సి ఉంది కావటి మనోహర్ నాయుడు. ఈలోపే ఆయన తన పదవి నుంచి తప్పుకోవడంలో అసలు కారణం.. స్టాండింగ్ కమిటీ వ్యవహారశైలిగా చెప్పుకుంటున్నారు. కొందరు వైసీపీ కార్పొరేటర్లు.. టీడీపీ, జనసేన తీర్థం పుచ్చుకోవడం వల్ల.. కమిటీ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు ఆ రెండు పార్టీలకే దక్కాయి. ఈ కమిటీకి మేయరే చైర్మన్‌గా వ్యవహరిస్తున్నా.. ఆయనకు తగిన సమాచారమివ్వడం లేదని సమాచారం. ఇందులో మనోహర్ నాయుడిపై అవిశ్వాసం సైతం పెట్టే అవకాశాలు కనిపిస్తున్నట్టు చెబుతున్నారు. స్టాండింగ్ కమిటీలో వైసీపీకి మెజార్టీ లేక పోవడం వల్ల.. ఈ తీర్మానం కూటమి నెగ్గడం ఒక లాంఛనంగా భావిస్తున్నారు. అందుకే కావటి ఇలా అర్థాంతరంగా ఎవరికీ చెప్పకుండానే రిజైన్ చేసినట్టు అంచనా వేస్తున్నారు.మేయర్‌గా కావటి మనోహర్ నాయుడు రాజీనామా ప్రకటన ఇటు వైసిపి వర్గాల్లోనే కాదు.. అటు టిడిపి నేతల్లోనూ షాకింగా మారిందట. ఈ హఠాత్ పరిణామానికి ప్రత్యర్థి వర్గాల్లోనూ చర్చకు తెరలేపిందట. ప్రస్తుతం నడుస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగంలో.. తనకు కనీస ప్రోటోకాల్ ఇవ్వడం లేదనీ. ఆఫీసు సిబ్బంది ఎప్పుడు వస్తారో రారో కూడా తెలియని గందరగోళ పరిస్థితుల్లోనే తాను రిజైన్ చేస్తున్నట్టు చెబుతున్నారాయన.



అయితే ఇలాంటి చిన్న చిన్న విషయాలకే రాజీనామా చేయాల్సిన అవసరమేంటన్నది ఇప్పుడో ప్రశ్నగా మారింది. కనీసం తన సొంత పార్టీ లీడర్లతో కూడా ఆయన సంప్రదింపులు జరిపినట్టే కనిపించడం లేదని అంటున్నారు. జిల్లా అధ్యక్షుడు అంబటి తో కూడా చెప్పినట్టు లేదని చెబుతున్నారు. ఇదె క్కడి విడ్డూరమో అర్థం కావడం లేదని వాపోతు న్నారట సగటు గుంటూరు వైసీపీ కార్యకర్త. మేయర్ రాజీనామా పూర్తి వ్యక్తిగతంగా కనిపిస్తో ందనీ ఒక అంచనాకు వస్తున్నారు. ఇటు మేయర్ రాజీనామా ప్రకటన వెనక కూటమి నేతల మైండ్ గేమ్ కూడా ఉందని అంటున్నారు. ఈ మేరకు వీరు సక్సెస్ అయినట్టుగానూ భావిస్తున్నారు. మేయర్ పీఠంపై ఇప్పటికే కూటమి నేతల్లో కొందరికి కుతూహలం పెరిగినట్టు సమాచారం. మెజార్టీ జఅఖ కార్పొరేటర్లు కూటమిలోకి రప్పించేందుకు ఓ సీనియర్ కార్పొరేటర్ పెద్ద ఎత్తున ప్రణాళికలు రచిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ విషయం తెలియడంతోనే మేయర్ ముందుగా రాజీనామా ప్రకటన చేశారనీ లెక్కిస్తున్నారు. దీంతో కొత్త మేయర్ ఎన్నిక నల్లేరుపై నడకేనని ఫీలవుతోందట సదరు కూటమి నేత వర్గం.ఇటు కూటమి టచ్ లో ఉన్న వైసీపీ లీడర్ల సంగతి అలా ఉంచితే.. పార్టీనే నమ్ముకున్న వారి పరిస్థితేంటన్నది అయోమయంగా మారిందట. తమకెంతో కావలిగా ఉంటాడని భావించిన మనోహర్ నాయుడు.. ఇలా చేతులెత్తేడం ఏమీ బాగోలేదని లోలోన కుమిలిపోతున్నారట. ఆయన భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందో లేదో తెలీదు కానీ తమ పరిస్థితి మాత్రం కుడితిలో పడ్డ ఎలుకలా తయారైందని వాపోతున్నారట.

# కూటమి ప్రభుత్వం ప్రజలకు సేవలందించేందుకు కొత్త అన్వేషణలు..

**కాకినాడ, తెలంగాణ ముచ్చటు:**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు సేవలందించేందుకు కొత్త అన్వేషణలు చేస్తోంది. ఇప్పటికే వాట్సాప్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అనే పౌరసేవలను అందిస్తుంది. మరోవైపు రాష్ట్ర పురపాలక మంత్రిత్వ శాఖ ప్రజలకు సేవలను అందించేందుకు "పుర మిత్ర" యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. పట్టణ ప్రాంతాల్లో ఉండేవారు పౌర సేవలను సులువుగా పొందేందుకు యాప్ ఉపయోగ పడుతుందని రాష్ట్ర పురపాలక మంత్రిత్వ శాఖ చెబుతోంది. ఈ యాప్‌తో ప్రజలకు సమయం ఆదా అవుతుంది. రాష్ట్రంలోని 95 మున్సిపాలిటీలు ఉన్నాయి. అందులో 17 మున్సిపల్ కార్పొరేషన్లు, 78 మున్సిపాలిటీలు ఉన్నాయి. ఆయా పట్టణాల్లో ఉండే ప్రజలు పౌర సేవల కోసం మున్సిపల్ కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వచ్చేది. గంటల తరబడి క్యూ లైన్లలో వేచి ఉండాల్సి వచ్చేది. అయితే గత వైసీపీ ప్రభుత్వ హయంలో సచివాలయాలు ఏర్పాటు తరువాత, మున్సిపల్ కార్యాలయాల చుట్టూ తిరిగే వారి శాతం తగ్గింది. ఏ అవసరం వచ్చిన తమ సచివాలయానికి వెళ్లి పనిచేసుకునేవారు. ప్రజలకు అది కాస్త ఉపశమనంగానే ఉండేది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత డిజిటల్ సేవలను విస్తృతం చేసేందుకు సిద్ధపడింది. మున్సిపల్ కార్యాలయాలకు, గ్రామ సచివాలయాలకు రోజుల తరబడి తిరగాల్సిన పనిలేకుండా, గంటల తరబడి పడిగాపులు కాయాల్సిన అవసరం లేకుండా ఇంట్లో ఉండే అన్ని సేవలను పొందే విధంగా రాష్ట్ర పురపాలక మంత్రిత్వ శాఖ కొత్త యాప్‌ను తీసుకొచ్చింది. "పుర మిత్ర" యాప్ ఇక నుంచి ప్రజలకు పౌర సేవలను అందించనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీతో రూపొందించిన ఈ యాప్‌లో పలు సేవలు పొందే వీలు కల్పించింది.తమ సమస్యను రోజుల వ్యవధిలోనే పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకుంటారు. సమస్యను పంపేందుకు యాప్‌లో ఫీచర్స్ కూడా పొందుపరిచారు. మన చుట్టూ ఉన్న సమస్యను ఫోటో తీసి, వాయిస్ రికార్డుతో అక్షరాలను టైప్ చేసి పంపించే విధంగా యాప్‌ను తయారు చేశారు. పంపిన సమస్య, ఆ సమాచారం నేరుగా సంబంధిత విభాగాధికారికి వెళ్తుంది. పరిష్కారం చూసేందుకు కనీసం మూడు నుంచి 15 రోజులు, లేదా 30 రోజుల వ్యవధి నిర్ణయించారు. సమస్య తీవ్రతను బట్టి ఆయా రోజుల్లోపు పరిష్కారం చేస్తారు.రెవెన్యూ, ప్రజారోగ్యం, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్ ఇలా 150 రకాల పౌర సేవలు "పుర మిత్ర" యాప్‌లో అందుబాటులో ఉంటాయి. పన్ను చెల్లింపులు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, వివాహ ధ్రువీకరణ పత్రాలు ఇలా అన్ని చెల్లింపులు ఇందులోనే చేసుకునే అవకాశం ఉంది. ఈ యాప్ ద్వారా రాష్ట్రంలో ఏ మున్సిపాల్టీలోనైనా కంటికి కనిపించిన సమస్యను పరిష్కారం చేసుకోవచ్చు. కావాల్సిన సేవలను పొందవచ్చు. మనం రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు ప్రయాణాలు చేసేటప్పుడు ఆయా పట్టణాల్లో ఉన్న సమస్యను కూడా యాప్ ద్వారా ఫిర్యాదు చేసే సౌలభ్యం ఉంది.ఆ సమస్య పరిష్కారానికి సంబంధించి మనకు తెలియజేస్తారు. సంబంధిత అధికారి గడువులోగా సమస్య పరిష్కరించాలి. పరిష్కారం అయిన ఫోటోను యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇందుకు యాప్‌లో సమస్య పురోగతి తెలుసుకునేం దుకు వీలు కల్పించారు. అధికారి సందించక పోతే,పై స్థాయి అధికారికి వెళ్లి, చివరికి బియ్యాండ్ ఎస్–ఎల్‌లోకి వెళ్లి ఆ అధికారిని బాధ్యుడిగా చేస్తుంది."పుర మిత్ర" యాప్‌ను ప్లేస్టోర్‌లోకి వెళ్లి డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆ తరువాత దాన్ని ఇన్‌స్టాల్ చేసుకోవాలి. అప్పుడు ఓపెన్ బటన్‌ను క్లిక్ చేస్తే ఓపెన్ అవుతుంది. అందులో వివిధ ఫీచర్స్ ఉంటాయి. తెలుగులోనే ఉంటుంది. కనుక యాప్ ఉపయోగించడం చాలా సులువు. ప్రతి ఒక్కరూ యాప్‌ను ఉపయో గించే విధంగా డిజైన్ చేశారు. అలాగే సమస్యల పరిష్కారాలపై అభిప్రాయాలు కూడా తీసుకుంటారు.




# వైసీపీకి.. గడ్డుకాలమే

**విజయవాడ, తెలంగాణముచ్చట్లు :**

ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీకి రానున్న కాలమంతా గడ్డుకాలమే. ఎందుకంటే ఇప్పటికే అనేక విషయాలపై విచారణ ప్రారంభించిన ప్రస్తుత ప్రభుత్వం అన్ని విభాగాల్లో జరిగిన అవినీతిపై లోతైన దర్యాప్తు చేయనుంది. అయితే ఆధారాలను స్పష్టంగా సేకరించిన తర్వాత మాత్రమే కేసులు నమోదు చేయనున్నారు. న్యాయస్థానాల్లో వీగిపోకుండా పకడ్బందీగా అగ్రనేతల మెడ చుట్టూ కేసుల ఉచ్చు బిగుసుకునే ఛాన్స్ ఉంది. గత ప్రభుత్వంలో అనుసరించిన లిక్కర్ అమ్మకాలపైనే ఈ ప్రభుత్వం ప్రధానంగా దృష్టి పెట్టింది. లిక్కర్ స్కామ్‌లో నిందితులను వరసగా అరెస్ట్లు చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఇందుకోసం ఇప్పటికే ఒక ప్రణాళిక ప్రకారం పోలీసు ఉన్నతాధికారులు విచారణ ప్రారంభించనున్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో లిక్కర్ అమ్మకాలను ప్రభుత్వమే జరిపింది. నాసిరకం మద్యాన్ని అధిక ధరకు విక్రయించడం, డిజిటల్ పేమెంట్స్‌కు అంగీకరించకపోవడం వంటి అంశాలు ఈ విచారణలో కీలకంగా మారనున్నాయి. ప్రయివేటు సిబ్బందిని లిక్కర్ దుకాణాల్లో నియమించి జరిపిన అమ్మకాల ద్వారా వచ్చిన మొత్తం ఎటు వెళ్లిందన్న దానిపై ఇప్పటికే ఆరా తీస్తున్నారు. ఈ కేసులో ప్రధానంగా ఇటీవల మాజీ రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పేరును కూడా బయటపెట్టారు. ఆయనలే లిక్కర్ వ్యాపారంలో కీలకంగా వ్యవహరించారని సాయిరెడ్డి ఆరోపించారు. మద్యం కుంభకోణంలో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి కీలక పాత్ర పోషించారంటూ సాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలతో ఇప్పుడు ఈ ఫైలు వేగంగా ముందుకు కదులుతుంది. కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి గత ప్రభుత్వంలో ఐటీ సలహాదారుగా పనిచేశారు. అతనే ప్రధాన సూత్రధారి అంటూ సాయిరెడ్డి చేసిన కామెంట్స్ కోణంలో అధికారులు ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిసింది. తెర వెనక ఉండి ఆయనే అంతా నడిపించారని, లిక్కర్ ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఎక్కడకు వెళ్లాయన్నది కసిరెడ్డిని విచారిస్తే ఖచ్చితంగా తెలుస్తుందని పోలీసులు భావిస్తున్నారు. ఇందులో వైసీపీ అగ్రనేతల ప్రమేయం ఉండే అవకాశం ఉందని భావించిన ప్రభుత్వ పెద్దలు కొంత ఆలస్యమయినా పకడ్బందీగా కేసును రూపొందించాలని ఆదేశాలు జరీ చేసినట్లు సమాచారం. కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి విదేశాల్లోనూ లిక్కర్ షాపులను నడిపిన అనుభవం ఉందని తెలియడంతో ఆయన గత ప్రభుత్వంలో ఈ స్కాంలో కీలకంగా వ్యవహరించారంటున్నారు. నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు అత్యంత దగ్గరని, ఆప్తుడని కూడా గుర్తించారు. ఈ కోణంలోనే దర్యాప్తు అత్యంత వేగంగా జరుగుతున్నాయి. కసిరెడ్డి రాజవేఖర్ రెడ్డి దొరికితే మొత్తం వ్యవహారం బయటకు వస్తుందని విచారణ చేస్తున్న అధికారులు భావిస్తున్నారు. కసిరెడ్డి కోసం ఇప్పటికే వేట ప్రారంభమయిందని చెబుతున్నారు. ఆయన దొరికిన వెంటనే మద్యం కేసులో కీలక నేతలను కొందరిని అదుపులోకి తీసుకుని విచారణ చేసే అవకాశముందని కూడా అధికార వర్గాల నుంచి అందు తున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. డిస్టలరీలు, మద్యం అమ్మకాలు, నాసిరకం మద్యం వంటి అంశాలపై ఇప్పటికే కొంత మేరకు ఆధారాలను సేకరించిన అధికారులు స్పష్టమైన సాక్ష్యాధారాల కోసం ప్రయత్నిస్తున్నారు. అవి లభించినట్లే ఊహించని పరిణామాలు ఏపీలో జరిగే అవకాశముందని చెబుతున్నారు.

# నల్లమలలో యురేనియం తవ్వకాలు..

**నల్గొండ, తెలంగాణ ముచ్చట్లు :**

పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి మధ్య జరుగుతున్న ఒక కీలకమైన పోరాటంకు నల్లమల ప్రజలు సిద్ధమవుతున్నారు.తమ ఉనికికే కాదు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు పెను ప్రమాదం పొంచివుందని స్పష్టం చేస్తున్నారు.నల్లమల అడవుల్లో యురేనియం నిల్వలు ఉన్నట్లు తెలుసుకున్న కేంద్ర ప్రభుత్వం నిక్షేపాలను గుర్తించేందుకు అనుమతి ఇచ్చింది. నల్లమల అడవిలోని కుంచోని మూల నుంచి పదర వరకు మొదటి బ్లాక్లో 38 చదరపు కిలో మీటర్లు, పదర నుంచి ఉడిమిల్ల వరకు రెండో బ్లాకులో మరో 38 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నాలుగు వేల బోర్లు వేసి, నమూనాలు సేకరించేందుకు భారత అణుశక్తి సంస్థ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఈ మేరకు అనుమతులు రావడంతో నల్గొండ జిల్లా నాగార్జున సాగర్‌కు ఎగువభాగంలో అచ్చంపేట, అమ్రాబాద్ అటవీశాఖ అధికారులు,అణు సిబ్బంది కలిసి వారం రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. డ్రిల్లింగ్య ంత్రాలు తీసుకు వచ్చేందుకు రూట్మ్యాప్ సిద్ధం చేశారు.నల్లమల అభయారణ్యంలో యురేనియం అన్వేషణ, వెలికితీతకు ప్రత్యేక హెలిక్యాప్టర్‌లు రంగంలోకి దింపారు.సమీప గ్రామాల ప్రజలకు తెలియకుండానే ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. ఆలస్యంగా తెలుసుకున్న అ ప్రాంత ప్రజలు పచ్చని అడవిలో విధ్వంసం సృష్టించా ద్దంటు పోరాటానికి పిలుపునివ్వడంతో యూరినియం నిక్షేపాల వెలికితీత అంశకు తాత్కాలిక బ్రేక్ పడింది.నల్లమల అడవులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నాయి. ఇవి తూర్పు కనుమల్లో భాగం. ఇక్కడ అరుదైన వృక్ష, జంతు జాతులు ఉన్నాయి. ఈ అడవుల్లో చెంచు గిరిజనులు నివసిస్తున్నారు. ఈ అడవులు కృష్ణా నదికి నీటిని అందించే ప్రధాన వనరు. నాగార్జున సాగర్ డ్యామ్‌కు ప్రధాన నీటి వనరు ఈ అడవులే. ఇక్కడ యురేనియం తవ్వకాలు జరిగితే, ఈ అడవులు, గిరిజనుల జీవనం, కృష్ణా నదిపై ఆధారపడిన లక్షలాది మంది జీవితాలు ప్రమాదంలో పడతాయి." యురేనియం వెలికితీత ఈ ప్రాంత జీవ వైవిధ్యానికి, తెలుగు జాతికి, ప్రజల ఆరోగ్యంపై కూడా ఎన్నటికీ తీరని చేటు చేస్తుందని స్థానికుల అందోళన.

# నాగ్ 100వ సినిమా... రూ. 100 కోట్లు..!




**తెలంగాణ ముచ్చట్లు, సినిమా:**

ఇండస్ట్రీ అంటే నెంబర్ గేమ్. ఏ హీరో ఎన్ని సినిమాలు చేశాడు? ఏ ర్యాంకులో ఉన్నాడు? అనేది పదే పదే చూస్తుంటారు అభిమానులు. ఇక మైల్ స్టోన్ మూవీలకు ఉండే క్రేజ్ అయితే అంతా ఇంతా కాదు. 25, 50, 75,100 వంటి ఆ ప్రాజెక్ట్ లని అత్యంత స్పెషల్ గా చూస్తుంటారు. ప్రస్తుతం అలాంటి కేర్‌ను తీసుకుంటున్నాడు అక్కినేని నాగార్జున తన కెరీర్‌లో మైల్ స్టోన్ మూవీగా నిలిచే సినిమా సమ్ థింగ్ స్పెషల్‌గా ఉండేలా చూసుకుంటారు టాలీవుడ్ మన్మథుడు.ఆన్‌లైన్ సినిమా టిక్కెట్లు కింగ్ నాగార్జున వందో సినిమా కోసం ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు అక్కినేని అభిమానులు. ఇప్పటికే చిరంజీవి, బాలకృష్ణ ఆ మైల్ స్టోన్ ని అధిగమించగా... ఇప్పుడు నాగార్జున వంతొచ్చింది. కింగ్ నుంచి సోలో సినిమా వచ్చి ఏడాది దాటి పోయింది. 'నా సామి రంగ' తర్వాత సోలో సినిమా ఇంత వరకూ ప్రకటించలేదు. ప్రెజెంట్ కుబేర , కూలీ మూవీలతో బిజీగా ఉన్న నాగ్... బెంచ్ మార్క్ సినిమా కోసం అదిరిపోయే ప్లాన్ వేస్తున్నట్లు టాక్ నడుస్తోంది. కింగ్ నాగ్ నటించబోయే 100వ సినిమాని టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మార్చేందుకు స్కెచ్ వేస్తున్నట్లు ఓ న్యూస్ చక్కర్లు కొడుతోంది. ప్రస్తుతం ఫిల్మ్ నగర్‌లో వినిపిస్తున్న టాక్ ప్రకారం నాగార్జున బెంచ్ మార్క్ మూవీని కోలీవుడ్ డైరెక్ట్ కార్తీక్‌తో చేసే ఛాన్స్ ఉందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. 'నితం ఓరు వానం' అనే సినిమా ద్వారా కార్తీక్ డైరెక్టర్‌గా పరిచయం అయ్యాడు. ఈ సినిమా తెలుగులో 'ఆకాశం' పేరుతో డబ్ అయ్యింది. బట్ ఇక్కడ మాత్రం సినిమా సక్సెస్ కాలేదు. నిన్న మొన్నటి వరకు నాగార్జున వందో చిత్రానికి పూరి జగన్నాథ్, బెజవాడ ప్రసన్న కుమార్, తమిళ్ డైరెక్టర్ మోహన్ రాజా, నవీన్ పేర్లు గట్టిగా వినిపించాయి. కానీ అవేవీ వర్కవుట్ కాలేదని తెలుస్తోంది. కానీ ఇప్పుడు యంగ్ డైరెక్టర్ చేతిలో నాగ్ మైల్ స్టోన్ మూవీని పెట్టినట్లే తెలుస్తోంది. కార్తీక్ కూడా కింగ్ కు సూట్ అయ్యేలా అక్కినేని ఫ్యాన్స్‌కి గూస్ బంప్స్ తెప్పించే కథను రెడీ చేశాడట. పైగా 100 కోట్ల భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా రేంజ్‌లో నాగ్ సెంచరీ మూవీని తెరకెక్కించేం దుకు రెడీ అవుతున్నారట. మరి కార్తీక్ – నాగ్ కాంబో ఫైనలైజ్ అవుతుందా లేదా అనేది కొద్ది రోజుల్లో తెలిసిపోతుంది.

# ఇమ్మాన్యుయెల్‌ని వదిలి ఉండలేను..!

**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**

సినిమాలలో కొన్ని క్రేజీ జంటలు ఎలా ఉంటాయో, వెండితెరపై కూడా కొన్ని క్రేజీ జంటలు ఉంటాయి. ఆ జంటలకి ప్రత్యేకమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంటుంది. బుల్లితెరపై కూడా కొన్ని క్రేజీ జంటలు ఉన్నాయి. వాటిలో సుధీర్– రష్మీ జంట ఒకటి కాగా, ఇమ్మాన్యుయేల్– వర్ష జంట ఒకటి. సుధీర్– రష్మీ తర్వాత ఇమ్మూ– రష్మీ జంట అందరి దృష్టిని ఆకర్షించారు. చాలామంది వీరి లవ్ ట్రాక్ కోసమే జబర్దస్త్ ను చూశారంటే అతిశయోక్తి కాదు. జనాల అనుమానాలకి తగ్గట్టే ఈ జంట కు రెండు , మూడు సార్లు స్టేజ్ మీదే పెళ్లి చేయించారు. ఆన్ స్క్రీన్‌పై వీరి కెమిస్ట్రీని చూసి వీరు నిజ జీవితంలో కూడా లవ్‌లో ఉంటారని అంతా అనుకుంటారు.

అయితే వర్ష పలు సందర్భాలలో తాము మంచి ఫ్రెం డ్స్ మాత్రమేనని, అంతకు మించి ఏమి లేదని చెప్పుకొచ్చింది.కొన్ని సందర్భాలలో వారి లవ్ బ్రేకప్ అయిందని, ఒకరంటే ఒకరికి పడడం లేదని ఏవేవో ప్రచారాలు సాగుతూ ఉంటాయి. అయితే జబర్దస్త్ రేటింగ్ పెంచడానికి వీరు చేస్తున్న ప్రయత్నాలు మాములుగా ఉండవు. తాజాగా ఈ జంట శ్రీదేవి డ్రామా కంపెనీలో రెచ్చిపోయారు. అయితే ఈ సారి స్కిట్‌లో కాకుండా రియల్‌గానే ఎమోషనల్ అయినట్టు తెలుస్తుంది. ఇమ్మాన్యుయెల్, జబర్దస్త్ వర్ష కలిసి తండేల్– మూవీ స్కిట్ చేయగా,వారు ఆ



పాత్రల్లో ఇన్‌వాల్వ్ అయి రక్తికట్టించారు. నిజంగానే బుల్లితెరపై సినిమా చూపించి అందరి ప్రశంసలు అందుకున్నారు. స్కిట్ పూర్తయ్యాక యాంకర్ రష్మి గౌతమ్.. వర్షని ప్రశ్నించింది. ఇమ్మూతో ఇది నీకు చివరి పర్‌ఫెర్మెన్స్ అనుకోవచ్చా? అని అడగగా, దీనికి వర్ష స్పందిస్తూ, ఇమ్మూ ఇక్కడ ఎంత మంది ఉన్నా, నువ్వు లేకపోతే బాగోదు అం టూ కన్నీళ్లు పెట్టుకుంది. వెంటనే వెళ్లి ఇమ్మా న్యుయెల్‌ని హగ్ చేసుకోవడంతో అతను సైలెంట్ అయిపోయారు. ఇది చూసిన వారం దరు నిజంగానే వర్ష.. ఇమ్మాన్యుయేల్‌పై తన ప్రేమని వ్యక్తం చేసిందా ఏంటని పలు అను మానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇద్దరి మధ్య ఎమోషన్స్ రియల్‌గానే ఉన్నాయని అర్ధమవు టతుంది. అయితే ఇది టీఆర్‌పీ రేటింగ్ స్కిట్టే నా లేదా అనేది తెలియాలంటే పూర్తి ఎపిసోడ్ టెలికాస్ట్ అయ్యే వరకు వేచి చూడాలి.

# అత్యధికంగా ట్రోల్ అయిన టాలీవుడ్ మూవీ..!




**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**

ఇండియాలో ప్రస్తుతం వైరల్ అవుతున్న ఒకే ఒక పదం గ్రోక్. మారుతున్న కాలానికి పోటిపడే విధంగా ప్రస్తుతం కృత్రిమ మేధస్సు లు వస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే కృత్రిమ మేధస్సు ద్వారా చాట్‌జీపిటీ, డీప్ సీక్ తమ సేవలను అందిస్తున్నాయి. అయితే ఈ రెండింటికి పోటీగా స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ తీసుకువచ్చిందే గ్రోక్. ఎక్స్ వేదికగా గ్రోక్ అనే ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ను పరిచ యం చేయగా.. దీనిని విపరీతంగా వాడేస్తు న్నారు నెటిజన్లు.. చాట్‌జీపీటీలాగా సున్నితమై న భాషను మాట్లాడకుండా గ్రోక్ తనకు నచ్చి న భాషలో ఇచ్చిపడేస్తుంది. రీసెంట్‌గా తెలుగు ఫ్యాన్‌వార్ గ్రూప్‌లను ఒక ఆటాడు కుంది ఈ గ్రోక్. అంతేగాకుండా బీజేపీ చేస్తున్న ఫేక్ ప్రో పగండా వార్తలను కూడా ఎక్స్‌పోజ్ చేసింది. అయితే మనకు ఏ విషయంలో సందేహము ఉన్న నిర్మోహమా టంగా అడిగేయమంటుంది గ్రోక్. ఇందులో భాగంగానే ఒక తెలుగు నెటిజన్ ఎక్స్‌లో అత్యధికంగా ట్రోల్ అయినా టాలీవుడ్ మూవీ ఏంటి అని అడుగగా.. దీనికి చిరంజీవి విశ్వంభరసినిమా అని టక్కున సమాధానం చెప్పింది గ్రోక్. క్వాలిటీ లేని, కాపీ చేసిన సీన్ల వలన విశ్వంభర టీజర్ విప రీతంగా ట్రోల్ అయిన విషయం తెలిసిందే. దీంతో ఈ సినిమాను విడుదలను వాయిదా వేశారు మేకర్స్. దీంతో విశ్వంభర చిత్రం ఎక్స్‌లో ఇప్పటివరకు అత్యధికంగా ట్రోలింగ్‌కి గురైన చిత్రంగా నిలిచినట్లు గ్రోక్ పేర్కొంది. దీని తర్వాత వరుణ్ తేజ్ హీరోగా వచ్చిన ఆపరేషన్ వాలెంటైన్, విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్, పూరీ జగన్నాథ్ డబుల్ ఇస్మార్ట్, రవితేజ హరీశ్ శంకర్ మిస్టర్ బచ్చన్, రామ్ స్కంద, లైగర్ చిత్రాలు కూడా ట్రోల్ జాబితాలో ఉన్నట్లు తెలిపింది.



# సూపర్ నేచురల్ మిస్టరీ థ్రిల్లర్‌లో సుశాంత్

**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**

అక్కినేని నాగార్జున మేనల్లుడు సుశాంత్ అను మోలు బర్త్ డే మార్చి 18న. ఈ సందర్భంగా అత ని కొత్త సినిమాకు సంబంధి ంచిన ప్రకటన ఓ పోస్టర్‌తో పాటు వచ్చింది. 2008లో 'కాళిదాసు' మూవీతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన సుశాంత్... కొంతకాలంగా సోలో హీరోగానే కాకుండా ప్రాధా న్యమున్న పాత్రలనూ చేస్తున్నాడు. అలా వచ్చిన 'అల వైకుంఠపురములో' అతనికి మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. ఆ తర్వాత 'రావణాసుర', 'భోళా శంకర్' చిత్రాలలో నటించాడు. కానీ ఇవి కమర్షి యల్‌గా ఆశించిన స్థాయిలో ఆడలేదు. ఇప్పుడు సుశాంత్ మరోసారి సోలో హీరోగా ఓ సూపర్ నేచురల్ మిస్టరీ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. వరుణ్ కుమార్, రాజ్ కుమార్ నిర్మిస్తున్న ఈ మూవీకి పృథ్వీరాజ్ చిట్టేటి రచన చేసి దర్శకత్వం వహిస్తున్నారు. సుశాంత్ బర్త్ డే సందర్భంగా విడుదల చేసిన మూవీ పోస్టర్ ఆసక్తికరంగా ఉంది. సుశాంత్ ఇందులో రెండు భిన్నమైన గెటప్స్ లో కనిపిస్తున్నాడు. ఒక దానిలో స్టైలిష్, ఇంటెన్స్ అవతార్‌లో కనిపించారు. అలానే దానికి మరోవైపు పూర్తి భిన్నంగా సుశాంత్ కనిపిస్తున్నారు. సుశాంత్ ఇందులో ఎక్సర్సిస్ట్ పాత్రను పోషిస్తున్నారని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి అనిరుధ్ కృష్ణమూర్తి స్క్రీన్‌ప్లే రాయడంతో పాటు, దర్శకుడు పృథ్వీరాజ్ చిట్టేటితో కలిసి డైలాగ్స్ అందించారు. వైవిబి శివ సాగర్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు.

## బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో విష్ణుప్రియ, టేస్టీ తేజకు పోలీసుల నోటీసులు..!

**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**



బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో పంజాగుట్ట పోలీసులు విచారణను వేగవంతం చేశారు. యువత జీవితాలతో చెలగాటం ఆడుతున్న బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోటు చేస్తున్న టీవీ నటులు, సోషల్ మీడి యా ఇన్‌ఫ్లూయెన్సర్లు సహా మంది పోలీసులు సోమవారం కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో పోలీసులు యాంకర్, బిగ్‌బాస్ ఫేమ్ విష్ణుప్రియ, యూట్యూబర్, కమెడియన్ టేస్టీ తేజకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు విచారణకు రావాలని నోటీసుల్లో ఆదేశించారు. విచారణ తర్వాత మరి కొందరికి సైతం విచారణకు రావాలని నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేసిన ఇతర వ్యక్తులపై సైతం పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్స్, టీవీ నటుల్లో పలు వురిపై కేసులు నమోదైన విషయం తెలిసిందే. యాంకర్లు విష్ణు ప్రియ, శ్యామల, హర్షసాయి, ఇమ్రాన్ ఖాన్, టేస్టీ తేజ, కిరణ్ గౌడ్, రీతూ చౌదరి, సుప్రీత, సుధీర్, అజయ్, సన్నీ యాదవ్ పలువురిపై పలు సెక్షన్లతో పాటు యాక్టుల కింద కేసులు నమోదు చేశారు. ఇప్పటికే సేకరించిన యాప్స్ లింక్స్ ఆధారంగా పోలీసులు నోటీసులు జారీ చేస్తున్నట్లు సమాచారం.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in